జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :337 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 24 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్


| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




## కృష్ణా, గోదావరి నదుల్లో తగ్గుతున్న వరద ఉద్ధృతి



రాజమహేంద్రవరం: గోదావరిలో వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 13.3 అడుగులకు చేరింది. డెల్టా కాల్వలకు 12,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి సుమారు 12.13 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.

# వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

**రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు**

**ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు**

**స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు**

కాకినాడ: వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో

100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది.



2లో..

## విశాఖలో ఆహా ఏమి రుచులు

### దాడుల్లో పాచిపోయిన ఫుడ్ పట్టివేత

గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది.



2లో..

## ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగాయి

ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు

ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు



2లో..

## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా

అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు

మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు



2లో..

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు




# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్

పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు

బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం

కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం

గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

2లో..

90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.



2లో..

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్

ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



2లో..

## హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

# క్యూలైన్లలో పడుతున్న తిప్పలు

యూరియా కోసం రైతుల అగచాట్లు

పాలమూరులో సొమ్మసిల్లిన రైతు



2లో..



2లో..

## యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం

మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

హైదరాబాద్: ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు– ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ– సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు



మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు– సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ
స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం
కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.
బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ–పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

హైదరాబాద్: బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు– ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి
గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

హైదరాబాద్:రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర,
రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు– చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర



ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు– గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు
నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

### ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

హైదరాబాద్: ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభిం చాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు– చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో



కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షు౹ఆఒ ఈఉక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు– చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.



## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019–24 మధ్య మా ప్రభుత్వంపై టీ–డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు– నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు– మాత్రమే.. కానీ, టీ–డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు– అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

## విశాఖలో ఆహా ఏమి రుచులు

విశాఖపట్నం: విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. కిచెన్ తనిఖీ చేసి పాచిన ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత రెస్టారెంట్‌పై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే, తమ కష్టార్జిత డబ్బును ఖర్చు పెట్టి తింటున్నా, నాణ్యమైన ఆహారం లభించడటం లేదని కస్టమర్లు రెస్టారెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాచిపోయిన ఆహారం ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెస్టారెంట్ల నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడకుండా.. అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## మా లెక్కలు ఏం తేల్చేది

అమరావతి: వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరూపారేసుకుంటు–న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు– అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ–డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు.. ఎన్నికల సమయంలో కూడా నేను గెలిచి టీ–డీపీలో చేరతానని ప్రచారం చేసుకున్నాడని మండిపడ్డారు.. ఇక, దెందులూరు నియోజకవర్గంలో చేసిన అక్రమాలపై త్వరలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## క్యూలైన్లలో పడుతున్న తిప్పలు



హైదరాబాద్:దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

చిత్తూరు:ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ– సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ– సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే
ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు– గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు..

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

న్యూఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు– వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు– ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ –టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు– కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జైశంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ– ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు– తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు– అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ–వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ప్రసాద పథకం కింద రు.45 కోట్ల కేంద్ర నిధులకు సహకరించండి...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లేఖ....

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి ఆగస్టు 23



గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి. కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు వ్రాసిన ఉత్తరం.విషయం: ఆంధ్రప్రదేశ్– శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం – తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక, వారసత్వ వృద్ధి డ్రైవ్ (ప్రసాద్) కేంద్ర ప్రాయోజిత పథకం కింద నిధుల మంజూరు – ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక మరియు పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి అభ్యర్థన – బ్రహ్మంగారి మఠాన్ని ప్రసాద పథకం కింద చేర్చి, ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, తాత్విక, సాంస్కృతిక మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను.బ్రహ్మంగారి మఠం అభివృద్ధి: ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక అవసరంఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం మండలంలో ఉన్న బ్రహ్మంగారి మఠం అపారమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. 17వ శతాబ్దపు పూజ్యమైన సాధువు అయిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామికి అంకితం చేయబడిన ఈ మఠం భారతదేశం అంతటా మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులను ఆకర్షిస్తుంది. దీని ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, పెరుగుతున్న యాత్రికుల రాకను తీర్చడానికి మరియు ఆధ్యాత్మిక అభ్యాసం మరియు పర్యాటక కేంద్రంగా దీనిని ప్రోత్సహించడానికి దాని సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

**చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత**

17వ శతాబ్దంలో జన్మించిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి, కాలక్రమేణా అసాధారణంగా ఖచ్చితమైన ప్రవచనాల సమాహారమైన కాలజ్ఞానం అనే రచనకు ప్రసిద్ధి చెందారు. ఆయన బోధనలు అనేకమందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి మరియు ఆయన జీవ సమాధి (జీవ సమాధి) కడప నుండి దాదాపు 60 కి.మీ దూరంలో ఉన్న కందిమల్లాయపల్లెలో ఈ మఠం ఉంది. ఈ మఠం ఆయన ఆధ్యాత్మిక వారసత్వానికి నిదర్శనం మరియు ఏటా వేలాది మంది భక్తులను ఆకర్షిస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వంలో మఠం యొక్క ప్రాముఖ్యత.**

రాజకీయాల్లోకి రాకముందు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్), బ్రహ్మంగారి మఠంలో 14 రోజులు గడిపారు. మరియు ఆయన బ్రహ్మంగారి చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, తన సొంత బ్యానర్‌పై బ్రహ్మంగారి చరిత్ర చిత్రాన్ని నిర్మించారు. తరువాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఆయన తెలుగు గంగ ప్రాజెక్టుకు పునాది వేసి, మఠం సమీపంలోని జలాశయానికి బ్రహ్మ సాగర్ అని పేరు పెట్టారు.

**ఆర్థిక మద్దతు అవసరం**

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా బ్రహ్మంగారి మఠం యొక్క పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి. గణనీయమైన పెట్టుబడి అవసరం. ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక. వారసత్వ వృద్ధి డ్రైవ్) పథకం వంటి పథకాల ద్వారా రూ. 45 కోట్ల నిధులను కేటాయించడం వలన వసతి, రవాణా మరియు వివరణాత్మక కేంద్రాలు వంటి అవసరమైన సౌకర్యాల అభివృద్ధి సులభతరం అవుతుంది. ఇది సైట్ యొక్క వారసత్వాన్ని కాపాడటమే కాకుండా ప్రపంచ ఆధ్యాత్మిక గమ్యస్థానంగా ప్రచారం చేస్తుంది.కాబట్టి, నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను సార్, బ్రహ్మంగారి మఠం అభివృద్ధి దాని ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి మరియు దానిని అభ్యాస మరియు పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి చాలా అవసరం. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో, ఈ చౌరవ మఠాన్ని ఆధ్యాత్మిక జ్ఞానోదయం మరియు సాంస్కృతిక గర్వానికి ఒక దీపస్తంభంగా మార్చగలదు.

# సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండల కేంద్రంలోని స్వామి నివాస వీధి లో ఇటికల ప్రసాద్ కు చెందిన %ూజదీ% సూపర్ మార్కెట్ ను శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,సొసైటీ అధ్యక్షుడు సాంబశివరెడ్డి, తెలుగు దేశం నాయకులు మేకల సుధాకర్ , నరసింహ గౌడ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కోర్టు కాంప్లెక్స్ డిస్టిక్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అధ్యక్షతన జరిగింది

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్





ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ, వివిధ కోర్టుల న్యాయ మూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూషన్ లాయర్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.
గజ్వేల్ లో కొత్తగా నిర్మిస్తున్న కోర్టు కాంప్లెక్స్ పనుల గురించి, కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో జిల్లా కోర్టు కాంప్లెక్స్ కు కేటాయించిన స్థలం గురించి, దుబ్బాక లో కోర్టు కాంప్లెక్స్ గూర్చి అందరితో చర్చించారు.జిల్లాలో సివిల్ మరియు క్రిమినల్ కేసుల పెండింగ్ పైన చర్చించారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులు పూర్తి చెయ్యమన్నారు. వచ్చే నెలలో నిర్వహించే లోక్ అదాలత్ లో కేసుల పరిష్కార విషయంలో వేగం పెంచి రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కారం లో ముందు వరసలో ఉండే విదంగా న్యాయ, పోలీస్ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని ఆదేశించారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగించ కుండా వినాయక పండుగను, నిమర్జనాన్ని జరుపుకోవాలి.

వినాయక ఉత్సవ కమిటీలకు పోలీసు వారి హెచ్చరికలు..

మైదుకూరు(బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



మైదుకూరు మండలం మరియు మున్సిపాలిటీ లోని గణేష్ ఉత్సవ కమిటీలకు మైదుకూరు డిఎస్పీ కార్యాలయం నందు సమావేశం పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ సిఐ రమణారెడ్డి ఎస్ఐ చిరంజీవి లు పాల్గొన్నారు. పండుగను కుల మతాలకతీతంగా శాంతిభద్రతల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ తెలిపారు.. వినాయక విగ్రహాలు పెట్టడానికి, ఎలాంటి రుసుములో చెల్లించవలసిన అవసరం లేదన్నారు.
విగ్రహాల వద్ద, విగ్రహాల శోభాయాత్రలో డీజే లకు అనుమతి లేదన్నారు.
విగ్రహాల వద్ద గాని నిమజ్జనం గాని ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు.
విగ్రహాల అనుమతికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు పోలీసులు వచ్చి విగ్రహ ఏర్పాటు , ప్రదేశాలు పరిశీలించి కమిటీతో మాట్లాడి అనుమతిస్తారన్నారు.

# ఎన్.డి.ఏ. ప్రభుత్వం తొలగించిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలి...

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్.

బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతి నిధి




మండలం కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలోని, సిపిఎం మండల కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ , బ్రహ్మంగారిమఠం మండల సిపిఎం కార్యదర్శి జి.సునీల్ కుమార్ సంయుక్తంగా శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ..
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని టీడీపీ,జనసేన,బిజెపి సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం అర్హులైన, విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల పెన్షన్లు తగ్గించాలని వివిధ జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ప్రజావిరుద్ధ చర్య అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల, శ్రామికులు మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తామని ఒకవైపు నమ్మ పలుకుతూ వాస్తవంగా ఆచరణలో సంపన్నులు మరియు కార్పొరేట్ల, ఇండస్ట్రీల అధిపతుల ప్రయోజనాల కోసం క్విట్ ప్రోకో అంతర్గత పాలసీని అమలు చేస్తోందని విమర్శించారు. వికలాంగుల పెన్షన్లుకు కోత విధించడం క్రూరమైన చర్య అని దానిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు ఎవరి దయాదాక్షిన్యాలతో వచ్చినవి కావని, పోరాటాల, ఉద్యమల కృషితో విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు సంపాదించుకున్న కనీస హక్కులు అని తెలిపారు. ఈ హక్కులు ప్రజా ఉద్యమాలు, ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా అందబడ్డాయి అని గుర్తు చేశారు. పెన్షన్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వికలాంగుల్లో అత్యధికమైన అణగారిన వర్గాలపై, నేరుగా దాడి చేస్తోందని ఆరోపించింది. ఇది వారిని ఇంకా అధిక పేదరికంలోకి నెట్టడం, చిన్న చూపు చూపడమని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం "సామాజిక న్యాయం", "అవసరమైన వారికి మద్దతు" అనే మాటలతో వచ్చిందని, ఒకటిన్నర ఏడాది పూర్తి కాకముందే ప్రభుత్వం నిజమైన ప్రజా వ్యతిరేక ఎజెండా బయటపడిందని విమర్శించారు. పేదల సబ్సిడీలను తగ్గిస్తూ, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ లాబీలు, కార్పొరేట్ మిత్రులకు రాయితీలు అందించడం. పన్నుల మినహాయింపులు, పెద్ద పారిశ్రామికవేత్తలకు ఉచిత సదుపాయాలు ఇవ్వడం "ఆర్థిక నియంత్రణ" పేరిట పేదలపై చేస్తున్న కుట్రపూరిత దాడిగా పేర్కొన్నారు. ఇది కేవలం సంక్షేమ సమస్య కాదని, పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసి పన్నుల రూపంలో తీసుకుని, ధనవంతులకు ఇవ్వాలన్న నెయోలిబరల్ పాలసీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల చదువు, వైద్యం ఖర్చులు తీవ్రంగా ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలలో పెరిగిపోవడంతో, కార్మికులు, రైతులు, మహిళలు, యువత ఇప్పుడు నలిగిపోతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే పెన్షన్లను బేశరత్తుగా పునరుద్ధరించాలి, పెంచిన పర్సంటేజీ వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద, దిగువ మధ్యతరగతి అన్ని వర్గాలకు న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు.విభిన్న ప్రతిభావం తులైన వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలతో కలిసి సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కొలువుతీరి ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బుడ్డెనబోయిన హరి, యర్రంపల్లి అజయ్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 25న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

## ఎస్.ఎఫ్.ఐ. జిల్లా. ప్రధాన. కార్యదర్శి వీరపోగు రవి.

కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కడప నగరంలోని స్థానిక బాలుర ఎస్సి హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ.. ఆగస్టు 25న విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ముఖంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 25 జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా కడప కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు చారీ, నగర ఉపాధ్యక్షులు శ్రీను, అఖిలేష్, నగర నాయకులు, నవీన్, మనోహర్, నారాయణ, రంగ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు డబుల్ బొనంజా పండుగకు ఒకటి కాదు రెండు చీరలు!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. రాబోతున్న పండుగలను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందర్భంగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోంది.ప్రభుత్వం తరఫున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ:
గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసింది. రేవంత్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా రెండు చీరలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది.
సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ.ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోంది. సిరిసిల్లలోని నే ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం వీరికి ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుంది.
ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి:తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 30 లక్షల చీరలను ఉత్పత్తి చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు.ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్:గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో
మహిళలకు
అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన క్రమంలో, ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తు న్నారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి ఎనిమిది వందల రూపాయలు గా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే ఈ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని చెబుతున్నారు.

# కస్తూరిబా పాఠశాల యందు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

మద్దికేర:ఉదయం న్యూస్:




మండల కేంద్రమైన మద్దికేర నందు గల కస్తూరిబా పాఠశాల యందు,మోడల్ స్కూల్ నందు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వైద్యాధికారులు శనివారం రోజున ప్రారంభించారు.ఈ వ్యాధి నిరోధక శక్తి పిల్లలలో పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 18 నుండి 22 వరకు మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కస్తూరిబా పాఠశాల,మోడల్ స్కూల్ నందు పిల్లలకు డిటి,డిపిటీ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ వ్యాధి నిరోధక పిల్లలు టీకాల వల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనేక అంటు వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని పిల్లలకు ధనుర్వాతం,కంఠ సర్పి వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, కస్తూరిబా పాఠశాల
ఎస్.ఓ జ్యోతి రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సవిత,హెల్త్ అసిస్టెంట్ రాధా,ఆశా కార్యకర్తలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి:

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉల్ నబీ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ బాధ్యతలు చేపట్టిన కమిషనర్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి నిష్ట వహించి యున్న బ్రహ్మంగారి దేవస్థానం విధులు నిర్వహిస్తున్న ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని హైకోర్టు ఆదేశాల మేరకు అతని తొలగించి ఆ మేరకు శనివారం ఆయన నుండి రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం దేవస్థానానికి సంబంధించిన అన్ని రకాల పనులను తన ఆధీనంలో నుండి జరుగుతాయని ఆయన తెలిపారు హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తాను ఈ బాధ్యతలను స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా తాను చూసుకుంటానని ఆయన తెలిపారు దేవదాయ శాఖకు రాష్ట్ర కమిషనర్ గా ఉన్నప్పటికీ బ్రహ్మంగారిమఠం బాధ్యతలు చేపట్టానని ఇప్పటినుండి ఇక్కడ జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఆగకుండా ముందుకు సాగేలా కృషి చేస్తానన్నారు. తాను విజయవాడలో ఉన్నప్పటికీ ఇక్కడ జరిగే అభివృద్ధి పనులకు గాని ఏ ఒక్కటి కూడా ఆగకుండా ముందడుగు వేసేలా తాను కృషి చేస్తానన్నారు. అలాగే కడప జిల్లా అసిస్టెంట్ కమిషనర్ తో పాటు కర్నూల్ లో ఉంటున్న డిప్యూటీ కమిషనర్ లు నిత్యం పర్యవేక్షిస్తుంటారని ఆయన తెలిపారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ ఎంతో చొరవ తీసుకుని ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో ,అటు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బ్రహ్మంగారి మఠం అభివృద్ధి కోసం ఎన్ని నిధులు కావాలన్నా తీసుకొస్తానని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అడ్డంకులు చేయకుండా కృషి చేయాలని పిలుపునివ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డి సి పట్టెం గురు ప్రసాద్, కడప అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రం తో పాటు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేయడంతో పాటు, తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా టంగుటూరి జయంతి

**ఆదర్శప్రాయులు ఆంధ్ర కేసరి నివాళులు అర్పించిన అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**ఉదయం న్యూస్ అల్లూరి పాడేరు, ఆగష్టు 23:**



ఆదర్శప్రాయులు ఆంధ్ర కేసరి అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర మద్రాస్ మొదటి ం టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను గుర్తు చేసారు. పేదరికంలో పుట్టిన టంగుటూరి ఉన్నత చదువులు చదవడమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటీష్ వారిని దైర్యంగా ఎదుర్కొని ఆంధ్రకేసరిగా పేరు పొందారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన పేరును ఒక జిల్లాకు పెట్టిందన్నారు. 1940-50వ దశకంలో ఆంధ్రా రాజకీయాల్లో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. తెల్లదొరలను గడగడలాడించిన ధీరునిగా ఖ్యాతిగాంచిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర ఉద్యమంలో, స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొని రాజకీయ శక్తిగా ఎదిగి 35 ఏళ్లకే రాజమండ్రి మున్సిపాల్టీకు చైర్మన్ గా పనిచేశారన్నారు.

ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# బ్రహ్మంగారిమఠం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు ....

**పూర్వపు మఠాధిపతి సతీమణి మారుతి మహాలక్ష్మి, ఎమ్మెల్యేకు వినతి పత్రం**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పూర్వ మఠాధిపతి గారి ధర్మపత్ని నైన మారుతి మహాలక్ష్మి, మఠం యొక్క అభివృద్ధి కొరకు అత్యంత సానుకూల దృక్పథంతో ఉన్న ఎమ్మెల్యే శ్రీ సుధాకర యాదవ్ గారికి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా మారుతి మహాలక్ష్మి మాట్లాడుతూ

మఠం అభివృద్ధి లో బాగంగా విధ్య, వైద్య మరియు సేవారంగాలలో కావలసిన వసతుల గురించి వారికి మఠం ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రముగా విరాజిల్లడానికి

1. మఠం ఆధ్వర్యంలో వేద పాఠశాల కొరకు ఒక ఎకరం స్థలంలో భవనాలు, హాస్టల్ వసతి ఏర్పాటు చేయమనీ

2. ఉద్యోగులకు వసతి గృహాల కొరకు ఒక 5 ఎకరాల స్తలం కేటాయించి భవన నిర్మాణం ఏర్పాటు చేయవలసినదిగా కోరాననీ పత్రికా ప్రకటన ద్వారా చెప్పారు.

అలానే ఇప్పటివరకు కేవలం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న మఠంను సేవారంగంలోకి తీసుకుని వెళ్లాలని పూర్వ మఠాధిపతులకు 2018 లో ఆలోచన కలిగినదనీ, మఠంను విద్యా వైద్య సేవా రంగాలలో ప్రముఖ సంస్థగా తీర్చిదిద్దాలని పూర్వ మఠాధిపతులు, తదుపరి మఠాధిపతులుగా ఎంపిక చేసి, మఠం ఆచార వ్యవహారాలలో శిక్షణ ఇస్తున్న సమయంలో శ్రీ గోవింద స్వామికి మార్గదర్శనం చేసి, ధశ దిశ నిర్దేశించారనీ చెప్తూ,

ఈ బృహత్కార్యం సాకారం అవడానికి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మార్గంలో పయనిస్తున్న పూజనీయులు %డ% గౌరవనీయ 1. శ్రీఅచలానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి 2. ఈశ్వరి మాత పీఠాధిపతులు శ్రీ వీర శివ కుమార్ స్వామి గార్ల సూచనలతో, మార్గదర్శనంతో, ఎమ్మెల్యే గారి నాయకత్వంలో ముందుకు వెళ్ళాలనే అభిలాష వ్యక్తం చేశాననీ,

అభివృద్ధి కార్యక్రమాలలో బాగంగా

1. తక్షణం 5వ తరగతి వరకు పాఠశాల ఏర్పాటు చేయుటకు తరగతి గదులు, వసతి గృహాలు ఏర్పాటు చేయాలనీ, తరువాత దశలో 10 వ తరగతి వరకు విస్తరించాలనీ

2. ఈ పాఠశాలకు అనుబంధంగా అనాథ పిల్లల శరణాలయం ఏర్పాటు చేయాలనీ,

3. ఒక ఆసుపత్రి నిర్మాణం చేయాలనీ, దానిని తదుపరి కనీసం 20 బెడ్ ల ఆసుపత్రిగా మార్చాలనీ, దానికి 5 ఎకరాల స్తలం కేటాయింపు చేసి, భవనాలు, మౌలిక వసతుల ఏర్పాటు చేయాలనీ,

4. వృద్ధ శరణాలయాలు ఏర్పాటు చేయాలనీ,దీని కొరకు 10 ఎకరాల స్తలం కేటాయించి, తక్షణం 300 మంది వృద్ధుల కొరకు భవనాలను, కాంపౌండ్ వాల్, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ, దశల వారీగా దానిని 3 ఏళ్లలో 1000 మందికి, 10 ఏళ్లలో 5000 మందికి విస్తరించాలనీ, ఈ వసతుల కొరకు గ్రామ శివారులలో 10 ఎకరాల స్తలం కేటాయించి, శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలనీ

5. కొండ మీద స్వామి వారి విగ్రహం 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసి, చుట్టూ 200 ఎకరాల స్థలంలో పర్యావరణంకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా, కాటేజీలు నిర్మించి , కాంపౌండ్ లో జింకల పార్క్, నెమళ్ల పార్క్, పక్షి విహార కేంద్రాలు, మరియు మినీ జూ ఏర్పాటు చేయాలనీ.

6. మఠం విద్యుత్ అవసరాల కొరకు 200 నుంచి 300 కె.వి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ,

7. యాత్రికులను మఠం యొక్క యాత్ర స్థలాలను చూపించుటకు మల్లె పల్లి నుంచి మఠంకు నిరంతరం ఇవి నడవడానికి 2 విద్యుత్ బస్సుల ఏర్పాటు చేయాలనే

8. మఠంలో కోతుల బెడదను అరికట్టడానికి, ఆలయం ప్రాంగణం, సత్రాలు, 4 రోడ్ల కూడలి వరకు పరిసర ప్రాంతం మొత్తం 30 లేదా 40 అడుగుల ఎత్తులో స్టెయిన్లెస్ స్టీల్ మేస్ ఏర్పాటు చేసి, ఆ స్ట్రక్చర్ పై భాగంలో సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేయాలనీ9.

ఆరాధన సమయంలో వర్షాల వలన, ఎండ వలన తీవ్ర ఇబ్బందులు న్నాయనీ కావున మాడ వీధులు, 4 రోడ్ల కూడలి వరకు పూర్తిగా వర్షం కొంచెం కూడా పడకుండా, వ్యాపార సముదాయాల పై భాగం కవర్ చేస్తూ, ఎండలో కూడా వ్యాపారస్తులకి నీడను ఇచ్చే రీతిలో, పూర్తి స్థాయిలో మంచి క్వాలిటీ స్టెయిన్ లెస్ స్టీల్ షెడ్ నిర్మాణం చేయాలనీ,10. ఈ ఏర్పాటు విశాల ప్రాంగణం ఉన్న పోలేరమ్మ గుడి వద్ద కూడా ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే గారికీ ప్రతిపాదించినామనీ మారుతి మహాలక్ష్మిగారు తెలియచేసారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట)ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట) ను ఎంతో ఆహ్లాద భరితంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు .శనివారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్ గేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేయుచున్న నిందితులను అరెస్టు చేసిన త్రీటౌన్ పోలీసులు?

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



నిందితుల వివరాలు: కామల్ల రాకేశ్ కులం: కుర్మ, వృ: టైల్స్ వర్క్, గ్రా: అంకిరెడ్డిపల్లి, మం: కొండపాక,
యం.డి. అమీర్ కులం: ముస్లిం, వృ: చికెన్ సెంటర్, గ్రా: దుద్దెడ, మం: కొండపాక,
కుసుంబ ఆకాష్ శ్రీనివాస్, కులం: అరె, వృ: వ్యవసాయం, గ్రా: దుద్దెడ, మం: కొండపాక, రొడ్డ నర్సింలు తం. శంభయ్య, కులం: ఎస్.సి,మాల, వృ: కూలిపని, గ్రా: దుద్దెడ, మం: కొండపాక.త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు వివరాలు తెలియపరుస్తూ. 22.08.2025 నాడు పై నలుగురు వ్యక్తులు నిషేదిత గంజాయి త్రాగుచు, సరపరా చేయుటకు దుద్దెడ గ్రామ శివారులో అంకిరెడ్డిపల్లి గ్రామనికి వెళ్ళే రోడ్డులో రైల్వే ట్రాక్ దగ్గర గల ఖాళి స్థలంలో ఉన్నారని సమాచారం రావడంతో వెంటానే వి.వెంకటేశ్వర్లు, సిద్దిపేట త్రీ టౌన్ ఎస్.ఐ, సిబ్బంది తో కలిసి దుద్దెడ గ్రామ శివారులో అంకిరెడ్డిపల్లి గ్రామనికి వెళ్ళే రోడ్డులో రైల్వే ట్రాక్ దగ్గరకు వెళ్ళగా నలుగురు వ్యక్తులు పోలిస్ వారు వస్తున్నది గమనించి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వారిని పట్టుకోని వారి వివరాలు అడుగుచు విచారిస్తున్న క్రమంలో వారు తడబాటు మరియు భయాందోళనకు గురవుతూ ఉండగా వెంటనే వారి చేతిలో ఉన్న కవర్లను తనిఖీ చేయగా చిన్న ప్లాస్టిక్ ప్యాకేట్సలలో ఎండిపోయిన పువ్వులు, మొగ్గలు ఘాటైన వాసనతో కలవు. ఏమిటి అని విచారించగా గంజాయి అని తెల్పినారు. వారి వద్ద నుండి మొత్తం 254.9, గ్రాముల బరువు గల నిషేదిత గంజాయిని, నాలుగు సెల్ ఫోన్లు, నగదు రూ. 400 నగదు, రెండు మోటార్ సైకిళ్ళు, గంజాయి త్రాగడానికి ఉపయోగించే రోల్ పేపర్, లైటర్ స్వాధీన పర్చుకోనినైనది. నిందితులు అయిన కామల్ల రాకేశ్, సికింద్రాబాద్ అల్వాలకు చెందిన సతీష్ వద్ద, యం.డి అమీర్ కరీంనగర్ పట్టణానికి చెందిన షాహాబాజ్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి తన ఫ్రెండ్స్ తో కలిసి త్రాగుచు అమ్ముచున్నారు. నిందితులు గంజాయికి త్రాగడానికి అలవాటు పడి మరియు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయిని ఇతరులకు అమ్మడానికి నిర్ణయించుకొని దానికీ అనుగుణంగా పై నిందితులు గంజాయిని గ్రామాలలో ఇతరులకు ఎక్కువ ధరలకు అక్రమంగా అమ్ముతూ లాభం పొందుతున్నారు. స్వాదిన పరచుకున్న గంజాయి విలువ మొత్తం రూ. 6,370 ఉంటుంది. పూర్తి విచారణ చేసి నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది.

గ్రామాల్లో యువత గంజాయికి అలవాటు పడి మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు ఎప్పుడు గమనిస్తూ ఉండాలని, గంజాయి అక్రమ రవాణా చేసిన, గంజాయి సేవించిన వారి వివరాలు తెలిస్తే వెంటనే డయల్ 100 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.
సిహెచ్ విద్యాసాగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# గిరిజనులకి ఒక న్యాయం..! గిరిజనేతరులకు మరో న్యాయమా..!

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు ఆగస్టు 23:**



అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి కార్యాలయంలో గిరిజనులకు ఒక న్యాయం గిరిజనేతరులకు మరో న్యాయమా...? అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఒక (టి ఏ) మరియు ముగ్గురు (సి ఓ) లు ఈ నలుగురు ఆదివాసి ఉద్యోగులను ఎటువంటి ఏ కారణాలు లేకుండా డ్వామా పిడి టి ఓ సి (టెంపరరీ,అవుట్ ఆఫ్, కాంట్రాక్ట్ ఆర్డర్ ఇష్యూ)ను ఆ నలుగురిని నిలుపుదల చేశారు. వీరికి మూడు నెలల తర్వాత రీ జ్వానింగ్ చేసుకుంటామని డ్వామా పిడి ఆదేశాలు జారీ చేసి ఇదిలా ఉండగా పాడేరు ఎంజిఎన్ఆర్జిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఏపీవో విధులకు గైర్హాజర్ అవడంతో, అల్లూరి జిల్లా డ్వామా పీడీ గారు ఆగస్టు 15వ తేదీన (టి ఓ సి )లో పెట్టి వారం రోజులు గడవకముందే ఏపీవో గతంలో పనిచేసిన ఆఫీస్ నందు రీ పోస్టింగ్ ఇవ్వటం జరిగింది.ఆదివాసి ఉద్యోగులు గత నెల రోజులుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్న కనీసం రీ పోస్టింగ్ ఇవ్వకుండా తిప్పించుకుంటున్న జిల్లా స్థాయి అధికారులు. గిరిజ నేతర ఉద్యోగు ని వారం రోజులు కాకుండా అదే మండలంలో రి పోస్టింగ్ ఎలా ఇచ్చారో, గిరిజనులకి ఒక న్యాయం..! గిరిజనేతరులకు మరో న్యాయమా...!! దీనికి జిల్లాస్థాయి అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

# ఒకే రోజు "రూ.23 కోట్ల 22 లక్షల" పనులకు ప్రారంభోత్సవాలు

**ఉదయం న్యూస్ వనపర్తి**



పనుల జాతర కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఒకేరోజు 23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్వాడి కేంద్రాల బినిర్మాణాలకు శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 18 నెలల్లో మొత్తం రూ: 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని ఇందులో భాగంగానే శుక్రవారం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో పలు అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ నూతన భవనాల ప్రారంభంలో, రహదారుల ఇబ్బందులు తొలగించేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలను ప్రారంభాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారుగత పదేళ్ల BRS పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కేవలం, పేపర్లకు పరిమితమై భూతద్దంలోనే కనిపించిందన్నారునేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గ్రామాలలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టడంతో గ్రామాలలో నేడు పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారురానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా వైద్యం పరంగా, మహిళలకు స్వయం ఉపాధిపరంగా, ప్రతి రంగంలోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ సందర్భంగా ఆయన శుక్రవారం, ఖిల్లా గణపురం మండలం, వనపర్తి మండలం, వనపర్తి పట్టణం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, గేదెల మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనను ప్రారంభోత్సవాలు నిర్వహించారు కార్య క్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలపై అధికారులు తనిఖీలు

**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 23 :**




కారంపూడి మండలంలోని స్థానిక ఎరువుల దుకాణాలపై కారంపూడి తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, మండల వ్యవసాయ అధికారి పోట్ల. నరసింహరావు, ఎస్సై వాసు శనివారం పలు షాపులను తనిఖీలు చేశారు. రైతులకు నిల్వలు, ధరలు సరిగా ఉన్నాయా, లేవా, అని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, ఈపాస్ బ్యాలెన్స్లు సరిపోల్చారు. ఎరువుల దుకాణాలలో లైసెన్స్లు ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎరువుల డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఎంఆర్పి ధరలకే ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. కాబట్టి రైతులందరికి నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

రాయచోటి, ఆగస్టు 23:(ఉదయం ప్రతినిధి)



అన్నమయ్యజిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శనివారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ యూరియా కొరత రానివ్వకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లు, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలించినా, తగినన్ని నిలువలు లేవని నివారించినా సంబంధిత సంస్థలపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవసరమైన రసాయనిక ఎరువుల కొరత రానీయకుండా సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల్లో బృందాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు. సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టాలని కలెక్టర్ సూచించారు.లిప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూ వివాదాల పరిష్కారం, రికార్డుల అప్డేషన్ వంటి రెవెన్యూ అంశాల్లో కీలక పాత్ర పోషించి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ నందు రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పని చేయడంపై రెవెన్యూ శాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఏడి సర్వేయర్ భరత్ కుమార్ మదనపల్లి డివిజన్ మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజా సేవ పట్ల విధేయత, బాధ్యతల గురించి స్పష్టమైన మార్గదర్శకాలతో దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా రీ-సర్వేలో జాయింట్ ఎల్ పి ఎం తగ్గించే విధంగా చూడాలని, రీ-సర్వేలో అనవసరంగా జాయింట్ ఎల్ పి ఎం పెడితే రైతులు, భూస్వాములు ప్రభుత్వ పథకాల పొందేందుకు వారికి అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు.ప్రభుత్వ భూములు కాలిబాట/ పాద దారి మార్గం, బండి దారి, నీటి వనరులు, చెరువులు, ఎలాంటి ఆక్రమణలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా రక్తాన్ని అందించడంలో ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెవెన్యూ సిబ్బందికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దీక్, వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ డివిజన్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన రక్తదానం చేశారు. రక్తదానం చేసిన అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు పండ్లు పంపిణీ చేయగా, రాజంపేట సబ్ కలెక్టర్‌కు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జ్యూస్ అందజేశారు.

## గిరిజన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాల్సిందే

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు ఆగస్టు 23:



పోలవరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహంచిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించినపుడు పునరా వాస కాలనీలకు విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు లేవని సంబంధిత ప్రజలు తన దృష్టి తీసుకుని వచ్చారని అన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఇంకా 4500 ఎకరాల భూమిని సమీకరించాలన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం 56 వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు.జీలుగు మిల్లి, బుట్టాయ గూడెం, కుక్కనూరు గ్రామాల్లో భూములు సేకరించాలని ఆదేశించారు. ఇందుకూరు పేట గ్రామానికి స్మశాన వాటికకు భూమిని సేకరించాలని చెప్పారు.ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహచలం, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడ వరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల రేటు పెంచేసిన డీలర్లు ఆందోళనలో రైతులు

ఉదయం న్యూస్:-





రాష్ట్రంలోని రైతులు అధికంగా వాడే యూరియాకు డిమాండ్ ఎక్కువై కొరత ఏర్పడింది వ్యవసాయేతర అవసరాలకు యూరియా వాడటం అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిపోవడం రైతులు అవసరానికి మించి వినియోగించడం ఇందుకు కారణమని రాష్ట్ర అధికారులు కేంద్ర ప్రభుత్వం చెబుతూనే ఉన్నాయి ఎరువులకు డిమాం డును రైతుల అవసరాన్ని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని నందికొట్కూరు మండలం బిజెపి ఉపాధ్యక్షుడు వీరం మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు బస్తాకు 100 రూపాయల నుంచి 300 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు అదేమంటే కంపెనీలు లింక్ ప్రొడక్ట్స్ అంటగట్టడంతో నష్టాలు భరించలేక యూరియానే అమ్మ లేమని ఎరువుల వ్యాపారుల సంఘం ప్రకటించింది ఎరువులు పక్క రాష్ట్రాలకు తరలిపోవడం వ్యవసాయేతర పరిశ్రమలకు ఉత్పత్తుల తయారీకి సూర్య మళ్ళిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి అయితే పంటల సాగు పెరిగి యూరియాకు డిమాండ్ వచ్చిందని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు ఈ పరిమాణాల నేపథ్యంలో రైతులు ఆందోళన నెలకొంది యూరియా కోసం డీలర్లు సహకార సంఘాలు రైతు భరోసా కేంద్రాల వద్దకు క్యూ కడుతున్నారు జులై నెలకు రాష్ట్రానికి రావలసిన ఎరవుల్లో ఇంకా కొంత రావాల్సి ఉందని ఆయన అన్నారు పలు దేశాల్లో యుద్ధ వాతావరణం వల్ల ఎరువుల కొరత ఏర్పడుతోంది దీంతో రాష్ట్రాలకు కేటాయించిన యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్ళించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని బిజెపి ఉపాధ్యక్షుడు వీరం మురళీధర్ రెడ్డి డిమాండ్ చేశారు

## చెన్నంపల్లి గ్రామం నందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.ఈ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెన్నంపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరుతెన్నులను ఇన్చార్జి ఎంపీడీవో ఎస్.ఎమ్.భాషా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి గ్రామాన్ని పరిశీలించారు.గ్రామంలో ప్రస్తుతం "మాన్సూన్ హైజీన్"లోని ఆరు సూత్రాలు చేతులు సరిగా శుభ్రపరచుకొనుట,ఇంటి లోపల ప్రతి కుటుంబ సభ్యులు శుభ్రంగా ఉంచుకొనుట,ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొనుట,కాలువలలో పూడికతీత పనులు చేపట్టుట, మొక్కలు పెంచుట,పరిశుభ్రమైన తాగునీరు అందించుట మొదలగు పరిస్థితులను కల్పించుటకు సంబంధిత పనులను అధికారులు పర్యవేక్షించారు. గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించి ప్రజలలో అవగాహన కల్పించారు.తడి చెత్త-పొడి చెత్త పై గ్రామంలో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసారు.అలాగే స్థానిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బహిరంగ మలవిసర్జన,పారిశుధ్య పరిస్థితులపై చిన్న చిన్న విషయాలతోనే పారిశుధ్యం వల్ల కలుగు అనారోగ్యాలు, దుష్పరిణామాలను వారు విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం పిల్లలతో చేతులు శుభ్రం చేసుకునే విధానమును హెచ్ఎం సహకారంతో చేపట్టి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్,హెడ్మాస్టర్ సునీత,సర్పంచ్ రంగమ్మ,ఉప సర్పంచ్ అసేని,డీలర్ శీనప్ప,పారిశుద్ధ కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవ చేయడం ఒక గొప్ప సాహసం , అది ఒక వరం.

ఉదయం న్యూస్ వనపర్తి

ఇదే అంశంలో సతీష్ యాదవ్ కి డాక్టరేట్ తెచ్చి పెట్టిందనీ. వివరించిన రావుస్, వాగ్దేవి కాలేజీల యాజమాన్యం మరియు చిన్ననాటి మిత్రబృందం.ఈరోజు ఉదయం నుండి వాగ్దేవి కాలేజ్, మరియు చిన్ననాటి స్నేహితులు, రావుస్ కాలేజ్ యజమాన్యాలు డాక్టరేట్ తెచ్చుకున్న మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షునికి ఘన సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ వనపర్తి లో సతీష్ యాదవ్ చేసిన సేవలు మర్చిపోలేనివని ఒకపక్క ప్రజా సేవ చేస్తూ మరొకపక్క ప్రజల అవసరాలు సమస్యలను పరిష్కరిస్తున్నాడని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నాడని, అంతేకాకుండా మంచిర్యాంకులు ఉన్నత స్థానాలు అధిరోహించిన వారిని సత్కరిస్తూ అందరికీ ఆదర్శం అయ్యాడని ఇది నచ్చే మేము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సతీష్ యాదవ్ ను సన్మానిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవి కిరణ్ చందాపూర్ శ్రీకాంత్ యాదవ్ సన్మానం చేశారుఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మెంట్స్, మరియు మిత్రులు, రావుస్ కాలేజ్, వాగ్దేవి జూనియర్ కాలేజ్, విజేత డిగ్రీ కాలేజ్ యజమాన్యాలు పాల్గొన్నారు.

## వరుణ్ హైస్కూల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో ఉన్న వరుణ్ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ ఇ వి రమణారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల హెడ్మాస్టర్ డి ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమం కొరకై స్థానిక ఆయుర్వేద డాక్టర్ పీ వీ మహేష్ బాబు (మెడికల్ ఆఫీసర్) పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత గురించి అపరిశుభ్రత వలన వచ్చే జబ్బుల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు తదనంతరం, విద్యార్థుల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర యొక్క ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రామయ్య, ఓబులపతి, నాగార్జున, బాలసుబ్బయ్య, సందీప్ కుమార్, రవి కాంత్ రెడ్డి, పీవీ కళ్యాణి, సుభాషిని, సౌజన్య, సునీత, భారతి పాల్గొన్నారు

## 53 మొబైల్ ఫోన్ లను ఫిర్యాదు దారులకు అందజేస్తున్న డిఎస్పీ కే ప్రమోద్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ కె.ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు ట్రేస్ చేసిన మొత్తం 53 మొబైల్ ఫోన్లు ఇవాళఫిర్యాదుదారులకు తిరిగి అందజేయబడ్డాయి.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ "మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి సి ఈ ఐ ఆర్ పోర్టల్ (సెంట్రల్ ఏక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) లో లాస్ట్ మొబైల్ వివరాలు నమోదు చేయాలని పోలీస్ చాట్‌బాట్ నెంబర్ 9121101107 కు సందేశం పంపి అవసరమైన వివరాలు నింపాలన్నారు.ఈ వివరాలు సెంట్రల్ డేటాబేస్‌లోకి చేరి, మొబైల్‌ను ట్రేస్ చేసిన తర్వాత యజమానులకు సురక్షితంగా తిరిగి అందజేయబడుతుంది" అని తెలిపారు.అదేవిధంగా ఎస్పీ మార్గదర్శకత్వంలో, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు పౌరులకు చేరువగా ఉంటూ టెక్నాలజీ ఆధారంగా సేవలు అందిస్తున్నారని, ఈ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పి కె ప్రమోద్ సూచించారు.

## బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి -

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపు..!



బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధి తో పాటు వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం అలాగే ఈశ్వరీ దేవి మఠం లలో జరిగే అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మైదుకూరు శాసనసభ్యుడు శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం బ్రహ్మంగారిమఠం వచ్చిన ఆయన దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ డిప్యూటీ కమిషనర్ పట్టం గురు ప్రసాద్ కడప జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాదులతో కలిసి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు ఇంతవరకు జరిగిన అభివృద్ధి తో పాటు భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి పనుల గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలం నా సొంత మండలం దీనిని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత నాపై కూడా ఉందన్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధికి సంబంధించి ఇక్కడి నాయకులు ఎవరైనా అడ్డంకులు సృష్టించాలని చూసినా ఇక్కడ జరిగే అభివృద్ధి ఏమాత్రం కూడా ఆగదని అలాగే అడ్డంకులు చేసిన వారు నా దగ్గర పూర్తిగా చెడ్డవారవుతారని ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు మిగిలిన అన్ని రాజకీయ పార్టీ నాయకులను హెచ్చరించారు.ఈ ప్రాంత ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించి మీరు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే వారిని నేను గుర్తుపెట్టుకుంటా, వాళ్లు చెడ్డవారే అవుతారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి పుణ్యక్షేత్రం కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రసాదం స్కీం కింద పెద్ద మొత్తంలో బ్రహ్మంగారిమఠం కు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని తెలిపారు. అలాగే బ్రహ్మంగారిమఠం దేవాలయంలో ప్రసాదపు లడ్డు కౌంటర్ల తో పాటు క్యూలైన్లను లోపల కావలసిన అన్ని ఏర్పాట్లను చేసేందుకు కృషి చేస్తానని దీనితోపాటు బ్రహ్మంగారిమఠంలోని మాడవీధులు లో చుట్టూ డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లకు ఇరువైపులా లైటింగ్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు అలాగే వీరబ్రహ్మేంద్రస్వామి నివసించిన నివాస గృహం వద్ద పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. వీటితోపాటు ఈశ్వరి దేవి మఠంలో కూడా కావలసిన అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఇప్పటికే ప్రభుత్వం నుండి మూడు కోట్ల రూపాయల డబ్బులను విడుదల చేయించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేశానన్నారు అదేవిధంగా బద్వేల్ రోడ్డులో ఉన్న కట్ అయ్యే మఠం పోలేరమ్మ దేవాలయం వరకు పూర్తిస్థాయిలో రోడ్లకు ఇరువైపులా విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా తెలుగు గంగ ప్రాజెక్టు వరకు ఐదు రోడ్ల కూడలి నుంచి డబుల్ లైన్ రోడ్డు వేయించడంతోపాటు రోడ్డు కిరువైపులా విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. అంతేకాకుండా బ్రహ్మంగారి మఠం నుండి మల్లేపల్లి ప్రధాన రహదారి వరకు డబుల్ లైన్ రోడ్లను నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించడంతోపాటు మధ్యలో విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఈ పనులన్నింటికీ ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వాటికి సంబంధించిన ఎస్టిమేషన్లు పూర్తి కావస్తున్నాయని త్వరలోనే వాటికి సంబంధించిన అన్ని పేపర్లను కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి సమర్పించి కోట్ల రూపాయల నిధులను తెప్పించేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలిపారు. కాబట్టి స్థానిక ప్రజలతోపాటు మఠాలకు సంబంధించిన యాజమాన్యాలు అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అభివృద్ధి కోసం సహకరించాలి తప్ప ఎవ్వరు కూడా వ్యతిరేకించకూడదని ఆయన పిలుపునిచ్చారు. బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కోసం కావలసిన నిధులు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆ నిధులు త్వరలోనే విడుదల కాబోతున్నాయని బ్రహ్మంగారి మఠం దేవస్థానం రూపు రేఖలే మారిపోతాయని పుట్ట పేర్కొన్నారు. అదేవిధంగా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు టూరిజం శాఖ అధికారులతో కలిసి ఏఏ అభివృద్ధి పనులు చేపట్టాలి ఇంతవరకు చేసిన అభివృద్ధి పనుల పైన కులం కుశంగా శాసనసభ్యులు చర్చలు జరిపి పనులకు కావలసిన అన్ని రకాల ఎస్టిమేషన్లను తయారు చేసి తనకు ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు చెందిన మిల్లు శ్రీను, ఎస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, ముడమాల పోలిరెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి, యువనేత కానాల మల్లికార్జున్రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, పూజ శివయ్య ,మల్లేపల్లి సుధాకర్ ,గంగరాజు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పురపాలక అభివృద్ధిపై ఎమ్మెల్యే పుట్టా సమీక్ష...

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు పురపాలక అభివృద్ధిపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆద్వర్యంలోఅధికారులు తో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు , పురపాలిక కమీషనర్ శ్రీనివాసుల రెడ్డి, ఏఈ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.మైదుకూరు పురపాలికలోని వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం ఎమ్మెల్యే పుట్టా సుదాకర్ యాదవ్ నిర్వహించారు.మున్సిపాలిటీ లో బి పి ఎల్ ఆర్ లో రెండు కోట్ల రూపాయలు టెండర్ లుఉన్నాయన్నారు. .టెండర్ లు త్వరతగతిన పూర్తి చేసి వచ్చే నెలలో పనులు ప్రారంభం చేయాలనీ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అదేవిదంగా మరో కోటి రూపాయలు టెండర్ లు మరో పది రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి టెండర్ లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. టెండర్ ల అనంతరం పనులు త్వరతగతిన చేసేలా కాంట్రాక్టర్ లకు ఎమ్మెల్యే సూచించారు. రివ్యూ సమావేశం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బొందిమడుగుల గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ

**బొందిమడుగుల గ్రామంలో స్వచ్ఛత హి దివస్ కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామ రైతు సేవ కేంద్రం నందు పత్తికొండ శాసనసభ్యులు కేఈ.శ్యాం కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఎండ చౌడప్ప,వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ యూరియా ను శనివారం రోజున పంపిణీ చేశారు.రెవిన్యూ గ్రామాలైన బొందిమడుగుల,నునుసురాళ్ల, నల్లగుండ్ల గ్రామాల రైతులు సబ్సిడీ యూరియాను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. బొందిమడుగుల రైతు సేవ కేంద్రానికి 280 సంచులు రావడం జరిగిందని,ప్రతి రైతుకు 3 బస్తాలు ఇవ్వడం జరుగుతుందని,ఒక బస్తా ధర 270 రూపాయలని వారు తెలియజేశారు. ప్రభుత్వం అందజేసే సబ్సిడీ యూరియాను కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.అనంతరం సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి దివస్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు.గ్రామంలో ప్రజలందరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త మరియు పొడి చెత్త డబ్బాలను వినియోగించి చెత్తను స్వచ్ఛభారత్ కార్మికులకు అందజేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరవ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్, నునుసురాళ్ల ఎల్లగౌడ్,ఎంపీఈవో లు రంగయ్య,నాగరాజు,హార్టికల్చర్ గోపాల్, సచివాలయ ఉద్యోగులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న పాఠశాల... బిక్కు బిక్కు మంటున్న విద్యార్థులు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగణం అంతా నీటి కుంటల మారింది.

పాఠశాలకు చుట్టు ప్రహరీ గోడలు లేకపోవడంతో విష పురుగులు, పాములు సంచరిస్తుండడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాఠశాల ఆవరణము చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయినా విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు పాఠశాలలో నిలువ ఉండడం వల్ల దుర్వాసన, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ విషయమై పాఠశాల హెచ్.ఎం. ఐజయ్యను మీడియా ప్రశ్నించగా నల్లగట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి వరకు విద్యార్థులు చదువుకుంటున్నారని మొత్తం 145 మందికి పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారన్నారు. కనీస వసతులు పాఠశాల ఆవరణం అంతా గుంతల మయంగా ఉండడంతో చిన్నపాటి వర్షాలకే వర్షపు నీరు పాఠశాల ఆవరణంలో నీరునిల్వ ఉండి దుర్వాసన వస్తుందని అన్నారు పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పాఠశాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ మరియూ భూమా అఖిల ప్రియ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కేవీ సుబ్బా రెడ్డి డిగ్రీ కళాశాల ఆవరణం నందు జాబ్ మేళ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ జాబ్ మేళా కు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ. వి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొని అభ్యర్థుల కు పలుసలహాలు సూచనలు ఇవ్వడము జరిగినది. ఈ జాబ్ మేళాకు సంబంధించిన 10 ప్రైవేట్ కంపెనీలు యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ టాటా ఎలక్ట్రానిక్స్ మ్యాను ఫ్యాక్టరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం వి ఆర్ ప్లేస్మెంట్స్ , బ్లూ ఓసెన్ ప్రైవేట్ లిమిటెడ్ , ఫ్యూచర్ ప్రాపర్టీ , అపోలో ఫార్మసీ , పే టీమ్ దోడ్ల డైరీ , టాటా క్యాపిటల్ ,

స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ ప్రైవేటు కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొనడం జరిగినది. ఈ జాబ్ మేళాలో 304 అభ్యర్థులు హాజరు కాగా 134 మంది ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగ అర్హత సాధించారు అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ. వి. శ్రీకాంత్ రెడ్డి తెలియచేశారు .ఈ కార్యక్రమము లో ఏపీ ఎస్ ఎస్ డి సి , సీడప్ మరియు ఉపాధి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# దేశ భవిష్యత్తు నిర్మాతలు విద్యార్థులే...

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని దేశఅభివృద్ధిలో కీలకంగా ఉండాలి...**

**సమాజాన్ని పిడించే సమస్యలపై ప్రశ్నించాలి...**

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో లెక్కల జోగిరామిరెడ్డి పిలుపు...**

**కడప ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు...**




**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

దేశ భవిష్యత్తు నిర్మాతలు విద్యార్థులే అని, ఉన్నత లక్ష్యాలతో చదివి దేశ అభివృద్ధి లో ప్రధాన భూమిక పోషించాలని, సమాజన్ని పిడించే సమస్యలపై ప్రశ్నించాలని యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి, ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల జోగిరామిరెడ్డి అన్నారు. శనివారం కడపలోని ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరిగాయి, ఈ సమావేశంలో "ప్రస్తుత సమాజం - విద్యార్థుల పాత్ర" అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు అధ్యక్షత వహించగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచం సాంకేతిక రంగంలో కొత్త విప్లం జరుగుతుందని, దీంట్లో భాగంగా మన దేశం సాంకేతిక రంగంలో ముందుండాలంటే విద్యార్థులే కీలకం అని అన్నారు. విద్యార్థులు మీ లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉన్నత స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులకు అనేకమైన అవకాశాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా ప్రస్తుత సమావేశంలో విద్యార్థులను తప్పుడు మార్గల్లో వెళ్లేందుకు అనేక చెడు ప్రభావాలు అనేకం ఉన్నాయని, వాటిని అధిగమించాలన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్, అశ్లీలత అనేవి యువతను పెడదోవ పట్టేట్లు చేస్తున్నాయని వాటి జోలికి వెళ్లొద్దన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుండి దేశానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చే విధంగా ఉండాలని వారు అన్నారు...

**విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలి...ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఆర్ఎస్ఎఫ్ ప్లీనరీ సందర్బంగా జెండా ఆవిష్కరణ...**

విద్యారంగంలోని సమస్యలపై విద్యార్థులు గళం విప్పుతూ విద్యారంగా పరిరక్షణకు ముందుండి పోరాడాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు విద్యార్థులకు పిలునిచ్చారు. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సందర్భంగా ఎస్వి ఇంజనీరింగ్ కళాశాలలో ఓబులేసు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లడుతూ రాష్ట్రం లో విద్యారంగం చాలా నిర్లక్ష్యనికి గురవుతుందని, ప్రతి యేటా బడ్జెట్ లో అతి తక్కువ నిధులు కేటాయించడం వలన పాఠశాల నుండి ఉన్నత విద్య వరకు వెనకబడి ఉందని, కార్పొరేట్ శక్తులు విద్య లోకి ప్రవేశహించడం తో వ్యాపారం గా విద్య మారిందన్నారు... ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు, అదేవిధంగా ఏంబిఏ, ఏసిఏ,ఏంఎస్సి, ఏంఏ లాంటి కోర్స్ లను విద్యార్థులు చదువుకోకుండా జిఓ.77 తెచ్చి ఉన్నత విద్యకు దూరం చేస్తుందాన్నారు.. ఈ జిఓ రద్దు చేయాలనీ పోరాడాలన్నారు... విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ముందుండి పోరాడాలని పిలుపించ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ యస్ యఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సాయి, శివ నాయకులు అభిషేక్, అనిల్, మహేష్, శంకర్, గణేష్, వంశీ, మమత, ప్రణతి తదితరులు పాల్గొన్నారు

## శిక్షణ పూర్తి అయిన ఐపిఎస్‌లకు పోస్టింగ్‌లు...!

**అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దుకాదుః సిఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్ట్ 21 :ఉదయం న్యూస్**

పెద్దఎత్తున దివ్యాంగుల పింఛన్లు తొలిగిస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం సచివాలయంలో అధికారులతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్నవారిపై ఇటీవల జరిపిన పున:పరిశీలన వివరాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్టు, అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి... ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొందుతున్నట్టు పరిశీలనలో తేలిందని తెలిపారు. అనర్హులైన పెన్షన్లు ధృవీకరించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి నిర్ధారించినట్టు వెల్లడించారు. అయితే నకిలీ పెన్షన్లను మాత్రమే తొలిగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పించనుదారుకు పెన్షన్ రద్దు కాకూడదని సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్, హెల్త్ పెన్షన్ పొందేవారికి కూడా ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పంపించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని సీఎం చెప్పారు.

## జగన్ వీరత్వం ఇదేనా..!?

ఘోరమైన పరాజయం తరువాత కూడా వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిలో మార్పేమీ లేదని, ఆయన తన స్వంత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని, ప్రజలకు సంబంధించిన విషయాలు ఆయనకు పట్టవని మరోసారి అది నిరూపితమైందని కొందరు వైకాపా నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత అయినా పార్టీ నిర్ణయాల్లోనూ, విధాన నిర్ణయాలను నాయకులతో కానీ, కార్యకర్తలతో కానీ చర్చిస్తారని భావిస్తే..అదేమీ జరగడం లేదని, అన్నీ ఒంటెత్తుపోకడలేనని వారు అంతర్గతంగా అధినేత తీరుపై ధ్వజమెత్తుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ మార్పేమీ లేదని, అప్పుడు ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పుడూ పెత్తనం చేస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడూ ఆయనే అంతా హవా నడిపించారు..సకలశాఖల మంత్రిగా వ్యవహరించారు.. మిగతా విషయాలు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు చూసుకున్నారు. ఇప్పుడీ అదే జరుగుతోందని పార్టీని నమ్ముకున్న కొందరు నాయకులు వాపోతున్నారు. మొన్నటికి మొన్న స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను జగన్ ఆవిష్కరించకుండా సజ్జలతో ఆవిష్కరింపచేశారని, ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉండి...జాతీయ జెండాను కూడా ఆవిష్కరించే తీరిక ఆయనలో లేదా...? ఈ పనీ తన పాలేరుతోనే చేయించాలా..? అంటూ కొందరు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పార్టీని నడిపే తీరు ఇదేనా..ఎప్పుడూ ఆ సజ్జల రెడ్డి లేకపోతే మరో రెడ్డి తప్ప..పార్టీలో ఇక ఇతర నాయకులు లేరా..? అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే..ఉపరాష్ట్రపతి ఎన్నికలో పార్టీ విధానం గురించి ఎవరినీ చర్చించకుండానే, బిజెపి అడగకుండానే ఎన్టీఏకుమద్దతు ప్రకటించారని, దీని వల్ల పార్టీ ప్రజల్లో పలుచన అవుతుందనే స్పృహ కూడా ఆయనలో లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనను జైలుకు పంపుతారేమో అన్న భయంతో ఆయనే ముందుగా ఎన్టీఏకు మద్దతు ప్రకటించారని, మొన్నటి ఎన్నికల్లో ఇదే ఎన్టీఏతో పోటీ చేసి ఓడిపోయిన పార్టీగా మళ్లీ అదే ఎన్టీఏకు మద్దతు ఇవ్వడం ఏమిటని వారు తమలో తాము ప్రశ్నించుకుంటున్నారు. కాగా...జగన్ నిర్ణయంపై కాంగ్రెస్ ఎద్దేవా చేస్తోంది. మోడీ, షాలకు భయపడి జగన్...ఎన్టీఏకు మోకరిల్లుతున్నారని, ఇలాంటి వ్యక్తుల వల్ల జరిగేదేమీఉండదని వారు విమర్శలు గుప్పిస్తున్నారు. కాగా..సోనియాను ఎదిరించిన ధీరుడు, ఢిల్లీని వణికించిన వీరుడూ..అంటూ వైకాపా కార్యకర్తలు డబ్బా కొట్టుకుంటారని, కానీ..ఇప్పుడు మోడీ, షాలు ముందు ఎందుకు సాగిలపడుతున్నాడని ప్రత్యర్థులు ఎద్దేవా చేస్తున్నారు. ఇదేనా..ఆయన వీరత్వం..అంటూ..ఎగతాళి చేస్తుండగా..మరి కొందరు మాత్రం మన వీరుడి ప్రతాపం స్వంత బాబాయి, స్వంత చెల్లి, తల్లి, బాబాయి కూతురుపైనే..కదా..అంటూ.. ఎద్దేవా చేస్తున్నారు. మొత్తం మీద జగన్ వ్యవహారశైలిపై స్వంత పార్టీ నాయకులే విమర్శలు, వ్యంగ్యోక్తులు విసురుకుంటున్నారు.

## మద్దూరు గ్రామం లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అనేది నిర్వహించాలన్న ఆదేశాలతో చాగలమర్రి మండలం మద్దూరు గ్రామం నందు ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని పిల్లలచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమంలో కచ్చితంగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్లపై వ్యర్థాలు వేయకుండా పరిశు భ్రంగా ఉంచాలని అలా ఉంచడం వల్ల గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఎటువంటి జబ్బులు దరిచేరకుండా గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, టీచర్లు రవిశంకర్ రెడ్డి, మౌలాలి, సుధా కుమారి, సురేష్ బాబు పాల్గొనడం జరిగింది.

## సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి.. మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం బాధాకరం!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సౌమ్యుడు మృధుస్వభావి అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి.

నిరంతరం పేదల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడు సురవరం.

తెలంగాణకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి సామాన్య కార్యకర్త స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి గా పనిచేసి గుర్తింపు పొందడం గొప్ప విషయం.

సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.

సురవరం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నేడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో ప్రధానోపా ధ్యాయుడు ఎస్ఎం భాష మాధవి ఫాతిమా బేగం శ్రీలక్ష్మి ప్రత్యూష హరినాథ్ కృష్ణయ్య శ్రీకాంత్ కాశీం మరియు విద్యార్థులు తో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై టంగుటూరి ప్రకాశ పంతులు కి జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ సైమన్ కమిషన్ బహిష్కరించి తుపాకీ గుళ్ళకు ఎదురుగా నిలిచి గుండెను చూపించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్ర ఆదర్శం.

## వైసిపి జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలుకు పాత్రికేయులు పరామర్శ

**/అరకులోయ ఉదయం న్యూస్/**



ఇట్టీవల అనారోగ్యంతో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు బెంజిపురంలోని తన స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు పరామర్శించిన పాత్రికేయులు

ఈ సందర్భంగా శెట్టి అప్పాలు వారి సతీమణి వైఎస్ఆర్‌సీపీ అల్లూరి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపిపి, అరకు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కె.అరుణ కుమారితో అప్పాలుకు ఆరోగ్య సంబంధిత విషయాలను అరకులోయ పాత్రికేయులు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని త్వరగా కోలుకోవాలని కోరారు పాత్రికేయ ప్రతినిధులు డి.ప్రశాంత్ ఎస్.సంజీవరావు టి.భీమన్న.హరిబాబు.రాజు. కె.సింహాద్రి . ఎస్ రాంబాబు. బి.త్రినాథ్. భీమన్న.ఎస్ సన్యాసి.రహీం.వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు శుభవార్త..

## 1,623 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్

తెలంగాణ: నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. వైద్య శాఖలో భారీగా 1623 పోస్టుల భర్తీకి సిద్ధమైంది. త్వరలోనే దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈభర్తీ ప్రక్రియలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాన్ని పూర్తి చేయనుంది. వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. దీనిపై హర్షం వ్యక్తం చేయడమే కాక.. మరిన్ని శాఖల్లోనూ ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. త్వరలోనే 1,623 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన వారిలో నిరుద్యోగులు ముందు వరుసలో ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో లోపాలు, పేపర్ లీకేజీ వంటి ఘటనలు నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని మిగిల్చాయి. ఈక్రమంలో వారు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో జాప్యం చేస్తూ వస్తోంది. దీనిపై నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఆ శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి సిద్ధమవుతోంది. ఆ వివరాలు..

తెలంగాణ సర్కార్ వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీకి రెడీ అవుతోంది. ఇప్పటికే వైద్య శాఖలో వివిధ విభాగాల్లో భారీ ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేసి గ్రామీణ వైద్యానికి పెద్ద పీట వేస్తోన్న రేవంత్ సర్కార్.. తాజాగా మరో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో వైద్య చరిత్రలోనే భారీ సంఖ్యలో స్పెషలిస్ట్ వైద్యుల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం రెడీ అవుతోంది. దీనిలో భాగంగా 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి విధివిధానాలు పూర్తి చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డును ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. దీంతో ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానుంది అంటున్నారు. వైద్య శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో జిల్లా, ఏరియా ఆసుపత్రులతోపాటు కమ్యూనిటీ సెంటర్లలో వైద్య సేవలు మెరుగు పడనున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శాఖలో సుమారు 8 వేల పోస్టులని భర్తీ చేసిన ప్రభుత్వం... త్వరలోనే మరో 7 వేల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వం భర్తీ చేయబోయే ఉద్యోగాల వివరాలను గమనిస్తే..

2322 స్టాఫ్ నర్స్
1284 ల్యాబ్ టెక్నీషియన్
732 ఫార్మసిస్ట్
1931 ఎంపీహెచ్ఎస్ ఫీమేల్
48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్
4 స్పీచ్ పాథాలజిస్ట్
607 అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు ఉన్నాయి...

అయితే తాజాగా వీటిల్లో పలు పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిషికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్ట్‌లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుండగా.. మరో 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్.. పోస్టులు.. 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే తరహాలో వైద్య శాఖలో ఖాళీగా ఉన్న మిగతా పోస్టులను కూడా భర్తీ.. చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలానే మిగతా శాఖల్లో కూడా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# మీకు కావాల్సిన బైక్ తక్కువ ధరలో కొనుక్కోవచ్చు..

కామారెడ్డి: సంత లేదా అంగడి అనగానే మనకు మొదట గుర్తుకు వచ్చేది కూరగాయలు. వీటిని ఎక్కువగా సంతలో అమ్ముతుంటారు. వీటి తర్వాత పశువుల సంత అనేది మనం విని ఉంటాము. ఈ సంతలో ప్రతీ వారం ఒక రోజు చొప్పున నిర్వహిస్తుంటారు. కూరగాయలు, పశువులు, మేకలు లాంటి సంతలను ఇప్పటి వరకు మనం చూశాము.. విన్నాము. కానీ కామారెడ్డి జిల్లాలో గత ఆరు సంవత్సరాల నుంచి ఇక్కడ ప్రతీ గురువారం ఓ విచిత్రమైన సంతను నిర్వహిస్తున్నారు. అదే బైక్‌ల సంత. ఇది విన్నవారికి.. చూసిన వారికి ఎంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సీఎస్ఐ చర్చి మైదానంలో జరుగుతున్న ఈ అంగడిలో వివిధ గ్రామాల నుంచి వ్యాపారులు, కొనుగోలుదారులు హాజరవుతారు.

ఇక్కడ అమ్మకానికి వచ్చే ద్విచక్ర వాహనాలను ముందుగా నిర్వాహకులు పత్రాలు పరిశీలించి.. అన్నీ చట్టబద్ధంగా ఉన్నాయో లేదో ధృవీకరించాకే మార్కెట్‌లో ఉంచుతారు. దీనికోసం వాహన యజమానుల నుండి కేవలం రూ.50 ఫీజు వసూలు చేస్తారు. ఈ ప్రక్రియతో వినియోగదారులు నమ్మకంగా వాహనాలను కొనుగోలు చేసే అవకాశం పొందుతున్నారు. ధరపై చర్చించి ఇష్టమైన బైక్‌ను సొంతం చేసుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

నిర్వాహకుడు ప్రతి ట్రాన్సాక్షన్‌పై స్వల్ప కమీషన్ తీసుకుంటారు. దీని వల్ల మార్కెట్ క్రమపద్ధతిలో కొనసాగుతుంది. ప్రతీ వారమూ 40 నుండి 50 బైక్‌లు ఇక్కడ అమ్ముడవుతుంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి రైతులు, కార్మికులు తక్కువ ధరలో వాహనం కొనుగోలు చేసేందుకు ఈ బైక్ బజార్‌ను ఆశ్రయిస్తున్నారు. కొత్త బైక్‌లు కొనలేని యువత కూడా ఇక్కడి ద్విచక్ర వాహనాలను ఎంచుకుంటున్నారు. ఈ సంతతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తోంది. పాత వాహనాల విక్రయం మాత్రమే కాకుండా.. అక్కడే ఉన్న టీ దుకాణాలు, ఫుడ్ స్టాళ్లు కూడా ఆదాయం పొందుతున్నాయి. కొనుగోలుదారులు ఒకచోట అనేక వాహనాలను చూసి పోల్చుకునే అవకాశం కలిగించడం ఈ మార్కెట్ ప్రత్యేకత. అంటే వివిధ రకాలు కంపెనీల బైక్స్ ఒకే దగ్గర దర్శనం ఇవ్వడంతో వినియోగదారుడు తనకు నచ్చిన బైక్స్ కొనుగోలు చేయవచ్చు.

# ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించిన ఆర్టీసీ ..

తెలంగాణ: ఆర్టీసీ ప్రయాణికుల కోసం మరో బంపర్ ఆఫర్ ప్రకటించింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ఈ ఆఫర్ వర్తించనుంది. వీటిలో ప్రయాణించే వారికి టికెట్ పై 26 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది కేవలం ఈ గరుడ వాహనాల్లో మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇటీవల టీ 24 టికెట్స్‌పై ఫ్రీడం ఆఫర్ ప్రకటించిన ఆర్టీసీ.. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణ స్టేట్ రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికులకు కొత్త బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ మార్గంలో నడుస్తున్న ఈ-గరుడ ఎలక్ట్రిక్ బస్సుల్లో టికెట్ ధరపై 26 శాతం రాయితీని అందజేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రత్యేక ఆఫర్ ఇప్పటికే అమల్లోకి రావడంతో ప్రయాణికులు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించే అవకాశం లభించింది.

**ఈ-గరుడ బస్సుల ప్రత్యేకతలు..**



ఈ-గరుడ బస్సులు ఆధునిక సాంకేతికతతో రూపకల్పన చేయబడ్డాయి. ఇవి పూర్తిగా కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులు కావడంతో పర్యావరణానికి మేలు చేస్తాయి. సాధారణ డీజిల్ బస్సులతో పోలిస్తే ఈ బస్సుల్లో ప్రయాణం మరింత హాయిగా.. సౌకర్యవంతంగా ఉంటుంది. వీటిలో 100 శాతం సౌకర్యం కలిగిన ఎయిర్ కండీషనింగ్ సదుపాయం ఉంది. విశాలమైన సీటింగ్, ఆధునిక రిక్లైనింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో USB ఛార్జింగ్ పాయింట్లు, మొబైల్ హోల్డర్లు, ప్యానోరమిక్ గ్లాస్ విండోస్, ఎర్గోనామిక్ డిజైన్ వంటి సౌకర్యాలు కలవు. ఈ ప్రయాణానికి ప్రతిరోజూ వందల సంఖ్యలో బస్సులను నడుపుతోంది. సాధారణ పల్లెవెలుగు నుంచి లగ్జరీ వోల్వో, ఈ-గరుడ వరకు అన్ని తరహాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల ఈ రూట్‌లో ప్రయాణికుల సంఖ్య పెరగడం దృష్ట్యా.. టికెట్ ధరల్లో పలు రకాల రాయితీలను ప్రకటించింది. వాటిలో సూపర్ లగ్జరీ బస్సుల్లో 10 శాతం రాయితీ, ఇంద్ర బస్సుల్లో 15 శాతం రాయితీ, వోల్వో/ఈ-గరుడ బస్సుల్లో 20 శాతం వరకు రాయితీ ఇది వరకే కల్పించగా.. తాజాగా ఈ కొత్త ఆఫర్లలో భాగంగా ఇప్పుడు ప్రత్యేకంగా ఈ-గరుడ బస్సులకు 26 శాతం తగ్గింపు ఇవ్వడం విశేషం.

**ఈ-గరుడ బస్సుల సంఖ్య, ప్రయాణ సమయం..**

ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మార్గంలో 10 ఈ-గరుడ బస్సులు నడుస్తున్నాయి. ట్రాఫిక్ పరిస్థితులను బట్టి ప్రయాణ సమయం 5 గంటల నుంచి 5 గంటల 30 నిమిషాల మధ్య ఉంటుంది. హైదరాబాదులో మియాపూర్, మాహాత్మా గాంధీ బస్ స్టేషన్, ఎల్‌బీ నగర్ నుంచి బస్సులు బయలుదేరుతుండగా, విజయవాడ బస్ స్టాండ్ వరకు చేరుకుంటాయి. భవిష్యత్తులో అన్ని ప్రధాన మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెంచాలని నిర్ణయం తీసుకుంది. కాలుష్య రహిత రవాణా ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడమే కాకుండా.. ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందించడం సంస్థ ప్రధాన ఉద్దేశం. ఈ-గరుడ బస్సులు ఇప్పటి వరకు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయి. ఇటీవల టీ24 టికెట్‌పై ఆర్టీసీ ఆఫర్ ప్రకటించిన సంగతలి తెలిసిందే.

# కొత్త రేషన్ కార్డు దారులకు భారీ శుభవార్త..

తెలంగాణ: ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పండగ లాంటి వార్త చెప్పింది. ఒక్కటి కాదు రెండు కాదు ఒకేసారి మూడు శుభవార్తలు చెప్పింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి సెప్టెంబర్ నుండి సన్న బియ్యం పంపిణీ చేయనుంది. దీంతో పాటుగా మరో వారం, పది రోజుల్లోగా వీరికి ఆరోగ్యశ్రీ పథకం కూడా వర్తింపచేయనుంది. సెప్టెంబర్ నుండి రేషన్ కార్డుదారులకు ఉచితంగా ప్రత్యేక రేషన్ బ్యాగులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. జులై నెలలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించింది. ఈక్రమంలో రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి రేవంత్ సర్కార్ భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి ఒకేసారి మూడు బొనాంజాలు ప్రకటించింది. దీని గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇక మూడు బొనాంజాల విషయానికి వస్తే.. వీటిల్లో మొదటిది ఏంటంటే.. మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. సెప్టెంబర్ నుంచి మళ్లీ రేషన్ పంపిణీ



మొదలు కానుంది.

దీనిలో భాగంగా సన్నబియ్యం ఇస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెలలో సన్నబియ్యం ఇవ్వనున్నారు. దీనితో పాటు వీరికి ఆరోగ్యశ్రీ పథకం కూడా వర్తించనుంది. దీని కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పాత రేషన్ కార్డు దారులతోపాటుగా కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా త్వరలోనే ఆరోగ్యశ్రీ వర్తించనుంది. మరో వారం గడిస్తే ఇది కొత్త వారికి కూడా అమల్లోకి వస్తుందని సమాచారం.

ప్రస్తుతం కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారి పేర్లు ఆరోగ్యశ్రీ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. వారం, పది రోజుల్లో ఈ పని పూర్తవుతుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 461 ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు లభిస్తున్నాయి. కొత్తగా కార్డు పొందిన వారు సెప్టెంబర్ నెల నుంచి ఆరోగ్యశ్రీ సేవల్ని పొందేందుకు అర్హులవుతారు. దీని ద్వారా వీరికి 10 లక్షల రూపాయల మేర లబ్ధి చేకూరనుంది.

# మరో ఐదు రోజులు వర్షాలు..



తెలంగాణ: గత రెండు వారాలుగా ఎడతెరపి లేకుండా కురుస్తోన్న వానలకు రెండు రోజుల నుంచి కాస్త బ్రేక్ పడింది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కాస్త తగ్గినట్టే అనిపించినా, వాతావరణ శాఖ మాత్రం మరో ఐదు రోజులు వానలు పడే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. నేడు రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉన్నప్పటికీ, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం. మరి ఈ వానలు ఎప్పుడు పూర్తిగా తగ్గుతాయో చూడాలి.

గత కొన్ని రోజులుగా కుండపోత వానలతో తడిసి ముద్దయిన రాష్ట్రం రెండు రోజుల నుంచి కాస్త ఊపిరి పీల్చుకుంటుంది. అల్పపీడనం ప్రభావం ముగిసిన తర్వాత వానలు తగ్గుముఖం పట్టాయి. అయితే వర్షాలు పూర్తిగా తగ్గాయా.. ఇప్పట్లో వానలు కురువవా.. శుక్రవారం నాడు వాతావరణం ఎలా ఉండబోతుంది అనే దానిపై వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు తెలుగు రాష్ట్రాలను వానలు ఇంకా వీడలేదని.. మరో 5 రోజులు వర్షాలు కురుస్తాయని.. అయితే రాష్ట్రం అంతా భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని.. తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని తెలిపింది.

ఇక శుక్రవారం రాష్ట్రంలో వాతావరణం విషయానికి వస్తే పొడి వాతావరణమే ఉంటుందని.. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆకాశం మేఘావృతం అయి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలానే రుతుపవన ద్రోణి సముద్రం మట్టం నుంచి 1.5 కిమీ ఎత్తులో తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని వల్ల మరో ఐదు రోజులు అంటే ఆగస్టు 27 వరకు తెలంగాణ వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

నేడు అనగా శుక్రవారం నాడు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీనిలో భాగంగా ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, ములుగు, భూపాలపల్లి, సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కుడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలానే ఈ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక గత 24 గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనథ్‌లో అత్యధికంగా 2.95 సెం.మీ వర్షపాతం నమోదైంది. గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్రం చిగురుటాకులా వణికిపోయింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, అసిఫాబాద్, మంచిర్యా జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుని.. నిండుకుండలను తలపిస్తున్నాయి. అయితే వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు బాగా దెబ్బ తిన్నాయి. ప్రభుత్వం దీనిపై సమీక్షిస్తోంది. మరి కొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ బంద్‌కు పిలుపు..

## బంద్ జాబితాలోకి చేరిన ఆ రెండు జిల్లాలు..

తెలంగాణ: ఇటీవల కొన్ని ప్రాంతాల్లో 'మార్వాడీలు గో బ్యాక్' అంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక వ్యాపారులు, చిన్న కూలీ కార్మికులు తమ జీవనోపాధి క్షీణించిందని ఆరోపిస్తున్నారు. మార్వాడీ వ్యాపారులు పెద్ద ఎత్తున వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగాల్లో పట్టు సాధించడంతో స్థానికులకు నష్టం జరుగుతుందని.. దీనిలో భాగంగానే రేపు తెలంగాణ బంద్‌కు ఓయూ జేఏసీ పిలుపుని చ్చింది. అయితే ఈ బంద్‌లో నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని వ్యాపారులు పూర్తి మద్దతు పలికారు.



తెలంగాణలో గత కొన్ని రోజులుగా కొనసాగుతు న్న మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం ఇప్పుడు మరింత ఉధృతమవుతోంది. ఈ ఉద్యమంలో భాగం గా.. వరంగల్, నల్గొండ జిల్లాల్లోని పలు వ్యాపార సంస్థలు, వాణిజ్య సంఘాలు బంద్‌కు మద్దతు తెలుపుతూ తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయనున్నట్లు ప్రకటించాయి. ఓయూ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుకు అనేక వర్తక సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు మద్దతుగా నిలిచారు. స్థానిక వర్తకులపై, ప్రజలపై గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలకు చెందిన మార్వాడీలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీరు ఆరోపిస్తున్నారు.

**బంద్‌కు ప్రధాన కారణాలు..**

ఈ తాజా బంద్ పిలుపునకు ముఖ్య కారణం.. మోండా మార్కెట్‌లో ఒక దళితుడిపై మార్వాడీ వర్తకులు దాడికి పాల్పడటమే. ఈ ఘటనను ఓయూ జేఏసీ ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ఆంధ్ర పెత్తందారుల నుంచి బయటపడితే.. ఇప్పుడు మార్వాడీలు ఇక్కడి స్థానిక ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా.. వారు స్థానికులపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆమనగల్లు ప్రాంత వ్యాపారులు కూడా ఇదే సమస్యపై బంద్‌ను నిర్వహించారు.

**రాజకీయ కోణంలో ఉద్యమం..**

'మార్వాడీ గో బ్యాక్' అనే నినాదం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఒక వివాదాస్పద అంశంగా మారింది. కొందరు ఈ ఉద్యమానికి మద్దతిస్తుండగా.. మరికొందరు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీజేపీకి చెందిన నాయకులు బండి సంజయ్, రాజా సింగ్ వంటి వారు మార్వాడీలకు అండగా నిలుస్తున్నారు. ఈ ఉద్యమం హిందూ సమాజాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్ర అని బండి సంజయ్ ఆరోపించారు. ఒకవేళ 'మార్వాడీ గో బ్యాక్' అంటూ ప్రచారం చేస్తే.. తాము కూడా ఇతర వర్గాలవారు చేసే వ్యాపారాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రచారం రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. మార్వాడీ వ్యాపారుల మధ్య సామరస్యాన్ని.. ఈ సమస్యను బంద్ లేదా నిరసనలతో పరిష్కరించడం కష్టమని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి.. స్థానిక వ్యాపారులు, మార్వాడీ వ్యాపారుల మధ్య సామరస్యాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నించాలి. ఇరు వర్గాల వాదనలు విని, సమస్యను పరిష్కరించడానికి ఒక మధ్యేమార్గం కనుగొనాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో.. ఈ ఉద్యమం రాష్ట్రంలో మరింత ఉద్రిక్తతలకు దారితీయవచ్చు. వ్యాపారులు తమ వాణిజ్య కార్యకలాపాలపై దృష్టి సారించేలా.. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించేలా ఒక పారదర్శకమైన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్




తెలంగాణ: ఈ నెలాఖరున అనగా ఆగష్టు 31 అర్థరాత్రి నుండి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు నిలిపివేయబోతున్నారని సమాచారం. దీనికి కారణం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడమే. జనవరిలో బకాయిల చెల్లింపు గురించి ప్రభుత్వ ం హామీ ఇచ్చినా.. అది మాత్రం అమల్లో కి రాలేదు. దీని వల్ల ఆస్పత్రులపై ఆర్థికభారం పడుతుందని.. అందుకే సమస్య పరిష్కారం కోసం ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయబోతున్నట్లు ప్రకటించారు. సమాజంలో అతి ఖరీదైంది ఏంటంటే నాణ్యమైన వైద్యం పొందడం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వసత కొరత కారణంగా చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికే మొగ్గ చూపుతారు. అక్కడకు వెళ్లామంటే ఆస్తులు అమ్ముకుని అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్రశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. మరి పేదవారి పాలిట సంజీవనిలా ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయని సమాచారం. పేదలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీ సేవలు బంద్ కానున్నాయి. ఈ నెల అనగా ఆగస్టు 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఇందుకు కారణం ఆరోగ్య శ్రీ బకాయిలు పేరుకుపోవడం. ప్రభుత్వం సకాలంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడతో.. నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని సీరియస్‌గా పట్టించుకోలేదు. దీంతో ఆగస్టు 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈ నెల 31 అర్థరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిచిపోనున్నాయి. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్‌కు కూడా ఈ నిలిపివేత వర్తించనుందని తెలుస్తోంది. ఆస్పత్రులపై ఆర్థిక భారం పెరగడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణమని అంటున్నారు. ఈ ఏడాది జనవరిలోనే ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామని హెచ్చరిం చింది. చర్చల అనంతరం దీన్ని కొనసా గించేందుకు ఆసుపత్రులు ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేశాయి. ఆ సమయంలో రూ.1,300-1,400 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు టీఏఎన్‌హెచ్ఏ తెలిపింది. ప్రభుత్వం పెండింగ్ బకాయిలొల్లించకపోవడంతో.. చిన్న ఆసుప త్రులు మూతపడే పరిస్థితికి వచ్చాయని టీఏఎన్‌హెచ్ఏ అధ్యక్షుడు వద్దిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుతవం 4-5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్యాకేజీలను కూడా సవరిస్తామని తెలిపింది. కానీ ఆరు నెలలు గడిచినా వీటిని అమలు చేయలేదని తెలిపారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాలసి వచ్చిందని తెలిపారు.



# చిరంజీవి బర్త్‌డే వేడుకకు మెగా హీరోలందరికీ పిలుపు..

చిరంజీవి 70వ బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం మెగా ఫ్యాన్స్ ఘనంగా ఏర్పాట్లు చేశారు. శిల్పకళా వేదికలో గ్రాండ్‌గా ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి పెద్ద ఎత్తున అభిమానులు హాజరుకానున్నారు. పవన్ కళ్యాణ్ కోసం కష్టపడుతున్న వీర మహిళలకు ఈ వేడుకలో మొమెంటోలు ఇవ్వబోతున్నట్లు అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు చెప్పారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో అత్యధిక సార్లు రక్తదానం చేసిన వారిని సన్మానిస్తామన్నారు. ఈ ఈవెంట్ కు మెగా హీరోలందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు.

మెగా అభిమానులకు 'ఆగస్టు 22' పండగ రోజు. ఎందుకంటే అది మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గ్రాండ్ గా సెలబ్రేషన్స్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఓవైపు రక్తదానాలు, అన్నదానాలు వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూనే.. మరోవైపు సోషల్ మీడియాలో బాస్ 70వ బర్త్ డే ట్రెండ్ చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. ఇంకోవైపు ఫ్యాన్స్ ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేయడానికి చిరు నటిస్తున్న సినిమాల నుంచి అప్డేట్స్ రాబోతున్నాయి. చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన వివరాలను అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ రవణం స్వామి నాయుడు ఓ యూట్యూబ్ ఛానల్ తో పంచుకున్నారు.

చిరంజీవి బర్త్ డే సందర్భంగా ప్రతీ సంవత్సరం అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో సెలబ్రేషన్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా చాలా ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించబోతున్నట్లు స్వామి నాయుడు తెలిపారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో గ్రాండ్ గా ఈవెంట్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వీడియోని అదే వేదిక మీద సాయంత్రం గం.6.06 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు చెప్పారు. చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబోలో తెరకెక్కనున్న సినిమాకి సంబంధించిన అనౌన్స్ మెంట్ పోస్టర్ కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు.

# కొరటాల శివతో సినిమాపై క్లారిటీ..



తండేల్ సినిమాతో అక్కినేని నాగచైతన్య సూపర్ హిట్ కొట్టారు. చాన్నాళ్ల తర్వాత చైతూకి ఓ మంచి హిట్ పడింది. ఇక ఈ సినిమా తర్వాత చై ఎలాంటి ప్రాజెక్ట్ ఎంచుకుంటారా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వేళ కొరటాల శివతో చైతూ సినిమా చేస్తున్నారంటూ టాక్ వచ్చింది. అందులోనూ కెరీర్‌లో మైలురాయి అయిన 25వ సినిమా కావడంతో కొరటాలతో చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. ఈ వార్తలపై తాజాగా చై టీమ్ రియాక్ట్ అయింది.

"నాగచైతన్య- కొరటాల శివ కాంబోలో సినిమా వస్తుందని పెద్ద ఎత్తున రూమర్లు వస్తున్నాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ప్రస్తుతం అలాంటి ప్రాజెక్ట్ ఏం మేము అనుకోలేదు. భవిష్యత్తులో చేస్తే ఖచ్చితంగా అధికారికంగా ప్రకటిస్తాం. మీ మద్దతు ఎప్పటిలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అంటూ చైతూ టీమ్ పేర్కొంది.

చైతూ కెరీర్ విషయానికొస్తే 2021లో వచ్చిన లవ్‌స్టోరీ తర్వాత చైకి సరైన హిట్ పడలేదు. దీంతో తండేల్ కోసం చాలానే కష్టపడ్డారు. ముఖ్యంగా ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన మ్యూజిక్ విజయంలో కీలకపాత్ర పోషించింది. డీఎస్పీ బీజీఎమ్, సాయి పల్లవి డ్యాన్స్, యాక్టింగ్, చైతూ పెర్ఫామెన్స్‌తో సినిమా విజయం సాధించింది.

మరోవైపు దేవర సినిమాతో విజయం అందుకున్న కొరటాల ఈ మూవీ పార్ట్ 2 కోసం ఎదురుచూస్తున్నారు. అయితే జూ ఎన్టీఆర్ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లలేదు. మొన్నటి వరకూ వార్ 2 సహా ప్రశాంత్ నీల్ చిత్రంతో ఫుల్ బిజీగా ఉన్నారు తారక్. ఇప్పుడు వార్ 2 రిలీజ్ అయిపోవడంతో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ పూర్తి చేసే పనిలో పడ్డారు. ఇది పూర్తి కాగానే కొరటాలతో దేవర 2 కోసం తారక్ పని చేసే అవకాశం ఉంది.

కానీ దీనికి ఇంకా సమయం ఉండటంతో ఈలోపు కొరటాల మరేదైనా ప్రాజెక్ట్ చేస్తారో లేక వెయిట్ చేస్తారో చూడాలి. కానీ సోషల్ మీడియాలో మాత్రం దేవర పార్ట్ 2 ఇక ఉండదంటూ పెద్ద ఎత్తున ట్రోల్స్, పోస్టులు కనిపిస్తున్నాయి. కానీ ఇవన్నీ రూమర్స్ మాత్రమే పార్ట్ 2 ఖచ్చితంగా ఉంటుందని మూవీ టీమ్ చాలా సార్లు చెప్పింది. ఒకవేళ దేవర సినిమా అటు ఇటు అయి ఉంటే కొరటాల కెరీర్ తలకిందులయ్యేది. ఎందుకంటే చిరంజీవి-రామ్ చరణ్‌తో కలిసి కొరటాల తెరకెక్కించిన ఆచార్య చిత్రం డిజాస్టర్ అయింది. దీంతో దేవర హిట్ కావాలని చాలా కసిగా పని చేశారు కొరటాల.

# అలా పేరు తెచ్చుకోవాలని కోరుకోలేదు

మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ కుమార్తె విస్మయ 'తుడక్కమ్' చిత్రంతో వెండితెరకు పరిచయం కాబోతున్న విషయం తెలిసిందే. ఆమె అరంగేట్రం గురించి మోహన్‌లాల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ పరిశ్రమలో రాణించాలంటే కుటుంబ నేపథ్యం ఒక్కటే ఉంటే సరిపోదని ప్రతిభ కూడా ముఖ్యమన్నారు.

ఇప్పటికే మోహన్‌లాల్ కుమారుడు ప్రణవ్ 2018లోనే సినీరంగంలోకి ప్రవేశించారు. ఇప్పుడు ఈ అగ్రనటుడి కుమార్తె విస్మయ 'తుడక్కమ్'తో ప్రేక్షకులను పలకరించనున్నారు.



పిల్లలు ఇండస్ట్రీలోకి రావడం గురించి మోహన్‌లాల్ మాట్లాడారు. "విస్మయకు నటనపై ఆసక్తి ఉందని ఎప్పుడో చెప్పింది. కానీ, నా పిల్లలు కాబట్టి గొప్పవారు కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. వారి ప్రతిభతో గుర్తింపు తెచ్చుకుంటే అది వారి భవిష్యత్తుకే మంచిది. వాళ్లు ఇండస్ట్రీకి వస్తామన్నప్పుడు కూడా ఇదే మాట చెప్పాను" అని తెలిపారు.

ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఎన్నిక కావడంపై మోహన్‌లాల్ హర్షం వ్యక్తం చేశారు. 'అమ్మ'కు ఎప్పుడూ తాను సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ అసోసియేషన్‌లో 560 మంది సభ్యులు ఉన్నారని కొత్తవాళ్లు రావాలని ఆయన పేర్కొన్నారు. దీనికి ఎవరు అధ్యక్షులుగా ఉన్నా వాళ్లకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# ధీన స్థితిలో టాలీవుడ్ కమెడియన్



సినీ ఇండస్ట్రీ అనేది ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ గ్లామర్, సక్సెస్ మాత్రమే కాదు.. దాని వెనుక ఎన్నో అంతులేని కష్టాలు, విషాదాలు కూడా దాగి ఉంటాయి. ఎవరి కెరీర్ ఎలా ఉంటుందో.. ఎవరి లైఫ్ ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం. కోట్లు సంపాదించే నటీనటులు ఉన్నట్లే, ఆర్థికంగా చితికిపోయిన యాక్టర్స్ కూడా ఉంటారు. ప్రేక్షకులను తమ నటనతో అలరించిన ఎంతోమంది నటీనటులు కెరీర్ చివరి దశలో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడటం మనం చూశాం. ఇప్పుడు టాలీవుడ్ కమెడియన్ రామచంద్ర పరిస్థితి కూడా అలానే ఉంది.

కమెడియన్ రామచంద్ర ఎన్నో తెలుగు సినిమాల్లో తన కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఆయన పేరు చెబితే పెద్దగా గుర్తు పట్టకపోవచ్చు కానీ, నటించిన సినిమాల పేర్లు చెబితే మాత్రం ఇట్టే గుర్తు పట్టేస్తారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా లాంచ్ అయిన 'నిన్ను చూడాలని' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు రామచంద్ర. 'ఆనందం', 'సొంతం', 'వెంకీ', 'కింగ్', 'దుబాయ్ శీను', 'లౌక్యం' వంటి సినిమాలలో హీరో ఫ్రెండ్ పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 100 సినిమాలలో నటించిన ఈ నటుడు.. తన కామెడీ టైమింగ్ తో వినోదాన్ని పంచారు. అయితే ఇప్పుడు ఆయన జీవితం ఒక విషాద మలుపు తిరిగింది. ఒకప్పుడు అందరినీ నవ్వించిన ఈ కమెడియన్, ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నారు.

రామచంద్రకు ఇటీవల పెరలాసిస్ రావడంతో ఆయన ఎడమ కాలు చెయ్యి పడిపోయాయి. నడవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యారు. పక్షవాతం వచ్చి బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టింది. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ తో తన ఆరోగ్య పరిస్థితి గురించి రామచంద్ర చెప్పుకున్నారు.తన తల్లిదండ్రులు ఎప్పుడో చనిపోయారని, ప్రస్తుతం తమ్ముడు తన బాగోగులు చూసుకుంటున్నాడని తెలిపారు. తోటి ఆర్టిస్టులకు తన ఆరోగ్య పరిస్థితిని వివరించానని, వాళ్ల ద్వారా ఈ విషయం ఇండస్ట్రీలోని ప్రముఖులకు చేరుతుందని ఆశిస్తున్నాని అన్నారు. ఇప్పటికైతే పరిశ్రమ నుంచి ఎవరూ తనకు ఫోన్ చేసి ఎలా ఉందని అడిగిన వారు లేరన్నారు. రెండు నెలలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోమని డాక్టర్లు చెప్పినట్లుగా రామచంద్ర తెలిపారు. డైలీ ఫిజియో థెరపీ చేపించుకోవాలని, ట్రీట్మెంట్ కి ఇప్పటికే చాలా ఖర్చయిందని చెప్పారు. తన పరిస్థితి తెలుసుకొని ఇండస్ట్రీ నుంచి ఎవరైనా ఆర్థిక సాయం చేస్తారని ఆశిస్తున్నానని, ఎవరికి తోచినంత వాళ్లు ఇచ్చినా తన వైద్యానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటీవల హాస్పిటల్ లో రూ.80 వేలు అయిందని, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో ఉండటం వల్ల మ్యాగ్జిమమ్ అమౌంట్ కవర్ అయిందని చెప్పారు. కమెడియన్ రామచంద్ర ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసిన సినీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన చికిత్స కోసం, వైద్య ఖర్చులకు ఇండస్ట్రీ నుంచి ఎవరైనా ముందుకొచ్చి సహాయం చేయాలని కోరుకుంటున్నారు.

# ట్రైలర్ నచ్చకపోతే ఏ సినిమా చూడను

ఈరోజుల్లో ఆడియన్స్ చాలా సెలెక్టివ్ గా థియేటర్లకు వచ్చి సినిమాలు చూస్తున్నారు. టీజర్, ట్రైలర్, సాంగ్స్.. ఇలా ప్రమోషనల్ కంటెంట్ నచ్చితేనే సినిమా హాళ్లకు వస్తున్నారు. టాక్ బాగుంటే సక్సెస్ చేస్తున్నారు.. లేదంటే డిజాస్టర్ గా డిక్లేర్ చేస్తున్నారు. అయితే సాధారణ ప్రేక్షకులే కాదు, ఇండస్ట్రీ జనాలు సైతం ట్రైలర్ నచ్చితేనే థియేటర్లలకు వెళ్లి సినిమా చూసే పరిస్థితి ఉంది. టాలీవుడ్ హీరో నారా రోహిత్ కూడా తనకు ట్రైలర్ నచ్చకపోతే సినిమా చూడనని చెబుతున్నారు. 'కూలీ', 'వార్ 2' సినిమాలపై రోహిత్ ఏమన్నారంటే...

ఈరోజుల్లో జనాలను థియేటర్లకు రప్పించడమే ఫిలిం మేకర్స్ కు అసలైన పరీక్షగా మారింది. ఓటీటీలకు అలవాటు పడిపోయిన ఆడియన్స్.. ప్రమోషనల్ కంటెంట్ ఎగ్జైటింగ్ గా అనిపిస్తే తప్ప, బిగ్ స్క్రీన్ మీద సినిమా చూడటానికి ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ట్రైలర్, టీజర్ నచ్చితేనో.. మూవీ చాలా బాగుందని టాక్ వస్తేనో తప్పితే, సినిమా హాళ్ల వైపు చూడటం




లేదు. అయితే సాధారణ ప్రేక్షకులే కాదు, సినీ జనాలు కూడా ఇలానే ఆలోచిస్తున్నారు. ట్రైలర్ నచ్చితేనే థియేటర్ కి వెళ్లి సినిమా చూస్తామని చెబుతున్నారు.

టాలీవుడ్ హీరో నారా రోహిత్ దాదాపు ఏడాదిన్నర గ్యాప్ తర్వాత 'సుందరకాండ' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యారు. మూవీ ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తనకు ట్రైలర్ నచ్చితేనే సినిమా చూస్తానని తెలిపారు. సినిమాలు థియేటర్లలో చూడాలా, ఓటీటీలో చూడాలా అనేది పర్సనల్ ఒపీనియన్ అని పేర్కొన్నారు. రీసెంట్ గా రిలీజైన సినిమాలలో తాను 'కూలీ' చూశానని, 'వార్ 2' మూవీ చూడలేదని రోహిత్ చెప్పారు.

"సిచ్యుయేషన్ ను బట్టి సినిమాలు చేసే వ్యక్తిని నేను. ఇంతకముందు అన్ని ఫిలిమ్స్ చూసేవాడిని. కానీ ఈ మధ్య ట్రైలర్ నచ్చకపోతే సినిమాలు చూడటం లేదు. ఎగ్జైటింగ్ మూవీస్ ఉంటే థియేటర్ కి వెళ్లి చూస్తాను. కొన్ని సినిమాలను మాత్రం ఓటీటీలో చూస్తున్నాను. ఆ మూవీ రిలీజైనప్పుడు టైమ్ లేకపోతే ఓటీటీలో చూస్తాను" అని నారా రోహిత్ అన్నారు. "ప్రమోషనల్ కంటెంట్ నచ్చితే మొదటి రోజు ఎంతో ఎగ్జైట్మెంట్ తో సినిమాకి వెళ్తాం.. అదే టీజర్, ట్రైలర్ ఎగ్జైటింగ్ గా లేకపోతే వేరే ఇతర పనుల మీద ఎక్కువ ఫోకస్ పెడతాం. నచ్చితే మాత్రం అన్ని పనులను పక్కన పెట్టి సినిమాకి వెళ్తాం" అని చెప్పారు.

ఇటీవల రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమాని తన ఫ్రెండ్స్ తో కలిసి చూశానని నారా రోహిత్ తెలిపారు. సినిమా ఓకే అని, చాలా వరకూ ఎంజాయ్ చేశానన్నారు. ఓవరాల్ గా మూవీ ఓకే అని అభిప్రాయపడ్డారు. అయితే అదే రోజున రిలీజైన జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'వార్ 2' మూవీ చూడలేదని చెప్పారు. ఫ్రెండ్స్ అందరూ కూలీకి వెళ్దామని అన్నారని, అందుకే ఆ సినిమా చూశామని తెలిపారు. బహుశా 'సుందరకాండ' విడుదలైన తర్వాత ఎప్పుడైనా 'వార్ 2' చూస్తానేమోనని రోహిత్ అన్నారు.

# యూట్యూబ్‌లో పెడతాడేమో అనుకున్నా..



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆర్యన్ దర్శకత్వం వహించిన 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' వెబ్‌సిరీస్ ట్రైలర్ తాజాగా విడుదలై ఆకట్టుకుంటోంది. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో షారుక్ మాట్లాడుతూ తన కుమారుడిపై సరదా కామెంట్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆర్యన్ 4 ఏళ్లు కష్టపడ్డాడు. కొత్తగా ప్రయత్నించాలనుందని చెప్పినప్పుడు మన్నత్ (షారుక్‌ఖాన్ ఇల్లు) సీసీ టీవీ ఫుటేజ్ తీసుకెళ్లి యూట్యూబ్‌లో పెడతాడేమో అని భయపడ్డాను. ఇది పూర్తయిన తర్వాత చూసి ఆశ్చర్యపోయాను. నిజాయితీగా చెప్పాలంటే ఆర్యన్ ప్రతిభ చూశాక చాలా సంతోషంగా ఉన్నా. ఈ సిరీస్‌లోని వారంతా వారి పాత్రలకు ప్రాణం పోశారు. ఆడియన్స్ కచ్చితంగా థ్రిల్లింగ్‌గా ఫీలవుతారు. ముంబయితో మాకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు ఇక్కడే ఆర్యన్ కూడా తొలి అడుగువేయడం ఆనందంగా ఉంది. నాపై చూపిన ప్రేమాభిమానాలే అతడిపై కూడా చూపిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పారు.

ఇక ఈ సిరీస్ గురించి ఆర్యన్ మాట్లాడుతూ.. తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకూ తెలియని కథతో ప్రేక్షకులను పలకరించనున్నట్లు తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా సెప్టెంబర్ 18 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. లక్ష్య, సహేర్, బాబీదేవోల్ కీలక పాత్రలు పోషించారు. హిందీ చిత్రసీమ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సిరీస్‌ను రెడ్‌చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది.



# అందుకే తగ్గించాను

నటిగానే కాకుండా నిర్మాతగానూ సరికొత్త కథలను ప్రేక్షకులకు అందిస్తూ అగ్ర కథానాయిక సమంత ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రముఖ మ్యాగజైన్ 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన విషయం తెలిసిందే. ఆ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమని సమంత చెప్పారు. 15 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటోన్న ఆమె ప్రస్తుతం సినిమాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు నాలో ఎంతో మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఫిట్‌నెస్, సినిమాలు రెండిటిపైనా దృష్టిపెట్టాను. మంచి సినిమాలు, సిరీస్‌లలో భాగమయ్యాను. అవన్నీ కేవలం ప్యాషన్ కోసమో, గుర్తింపు కోసమో చేసేవి కావు. అన్నీ నా మనసుకు దగ్గరగా ఉన్న కథలే""తక్కువ ప్రాజెక్ట్‌లు చేయాలని నిర్ణయించుకున్నా. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నా. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయను. నా శరీరం చెప్పేది వినాలని తెలుసుకున్నా. అందుకే పనిని తగ్గించుకున్నా. కానీ, తక్కువ చేసినప్పటికీ ప్రేక్షకుల మనసుకు నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్ట్‌ల సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది" అని చెప్పారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత అందులో వచ్చే ప్రశంసలతో పాటు విమర్శలను కూడా స్వీకరించగలగాలని తెలిపారు. "నేను సామాజిక మాధ్యమాల్లో సాధ్యమైనంత వరకు వాస్తవంగా ఉండడానికి ప్రయత్నిస్తాను. కామెంట్స్‌లో వచ్చే ప్రశంసలకు ఎలా ఆనందిస్తామో.. ట్రోలింగ్, నెగెటివ్ కామెంట్స్‌ను కూడా అంతే హుందాగా స్వీకరించగలగాలి. మీరు దాన్ని కంట్రోల్ చేయగలగాలి కానీ, అది మీ జీవితాన్ని పూర్తిగా నియంత్రించకూడదు" అని తెలిపారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, సమంతతో పాటు అలీ ఫజల్ కీలకపాత్రలో నటిస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,